# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -33 - గురువారం 26-10-2023 | పేజీలు -4. | వెల రూ.2/-




మరింత పకడ్బందీతో బ్రహ్మాస్త్ర2

7లో

## ప్రచారంలో పదనిసలు



బిఆర్ఎస్ వెడ్స్ బిజెపి

వినూత్నంగా పెళ్లి కార్డు

2లో

## రాజగోపాల్ వెళ్లిపోవడం ఆయన వ్యక్తిగతం



- బిజెపిపై రాళ్లు వాఏయడం మాత్రం సరికాదు
- తెలంగాణలో బిఆర్ఎస్‌కు బిజెపియే ప్రత్యామ్నాయం
- రాజగోపాల్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి తదితరుల స్పందన

2లో

## నర్సాపూర్‌పై వీడిన ఉత్కంఠ



- నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సునీత
- మెదక్ ఎంపిగా మదన్ రెడ్డి పోటీ
- మార్పును ప్రకటించిన సిఎం కెసిఆర్

వివరాలు 2లో

# కేసిఆర్ మళ్లీ గెలిస్తే జాబ్ క్యాలెండర్

- కాళేశ్వరంతో పచ్చబడ్డ కరీంనగర్ జిల్లా
- పెద్దపల్లి నుంచి బిఆర్ఎస్‌లోకి వలసలు
- కండువాకప్పి ఆహ్వానించిన కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్25 **జనవాహిని**

కేసీఆర్‌ను మూడోసారి గెలిపిస్తే తాము కచ్చితంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వమంటున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కొంతమంది పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఇచ్చే ఇరవై నాలుగు గంటల విద్యుత్ కావాలా? రేవంత్ రెడ్డి చెప్పిన మూడు గంటల విద్యుత్ కావాలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు తమ ఇంటి పార్టీగా భావిస్తున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. విద్యుత్, నీళ్లు... ఇలా ఒక్కో అంశాన్ని పరిష్కరిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పచ్చగా మారిందన్నారు. రైతు బంధు కింద రైతుల ఖాతాల్లో రూ.73వేల కోట్లు జమ చేశామన్నారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తామని చెప్పారు. కేసీఆర్ భరోసా కింద పదిహేను కార్యక్రమాలు కొత్తగా చేపడతామన్నారు. పెద్దపల్లి జిల్లాల్లో సాగునీటి బాధ తప్పింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్కడ చూసిన పచ్చగా మారింది. ఎన్ని ఛాన్సులు ఇచ్చినా పని చేయని కాంగ్రెస్ పార్టీకి మళ్లీ ఒక్క ఛాన్స్ ఇస్తే ఏం చేస్తారు?.

ఖర్గే సొంత రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ ఇస్తే ఇప్పుడు కర్ణాటక ఆగమయ్యింది. కర్ణాటకలో కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. 5 గంటల కరెంట్ కూడా ఉండట్లేదు. మొసళ్ళు తీసుకెళ్ళి సబ్ స్టేషన్ లో వదిలిపెట్టారు అక్కడి రైతులు.

కర్ణాటక గోస మనకు అవసరమా?. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తారు. దగుల్బాజీ కాంగ్రెస్ చేతికి రాష్ట్రం ఇస్తే అగమవుతాం అని మంత్రి కేటీఆర్ అన్నారు.

## పిసిసి చీఫ్ రేవంత్‌తో వ్యక్తిగత విభేదాలు లేవు

- రాజకీయ విభేదాలు సర్వసాధారణమే
- బిఆర్ఎస్,బిజెపి రెండూ ఒక్కటే
- కెసిఆర్ నియంతృత్వాన్ని దెబ్బతీసేది కాంగ్రెస్ మాత్రమే
- పార్టీ ఆదేశిస్తే గజ్వేల్‌లో పోలీకి కూడా సిద్ధమే
- మీడియా సమావేశంలో రాజగోపాల్ రెడ్డి



రంగారెడ్డి,అక్టోబర్25 **జనవాహిని**

పిసిసి చీఫ్ రేవంత్‌తో రాజకీయ విభేదాలే తప్ప వ్యక్తిగత విభేదాలు లేవని మాజీ ఎమ్మెల్యే, బిజెపికి రాజీనామా చేసిన రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. రాజగోపాల్‌రెడ్డి పార్టీలోకి వస్తానంటే ఒక మెట్టు దిగుతా అని రేవంత్ రెడ్డి చాలా సార్లు అన్నారు. నా జీవితంలో ఇది అతిపెద్ద నిర్ణయం. రేవంత్ నాకేమైనా శత్రువా?. కొన్ని సందర్భాల్లో బేధ భిప్రాయాలు ఉంటాయి. పీసీసీ పదవి శాశ్వతం కాదు. మునుగోడులో గెలిచామని బీఆర్ఎస్ వాళ్ళు చెప్పుకొగలుగుతున్నారా?. కేసీఆర్‌ని తప్పుకుండా జైలుకు పంపుతాం' అని రాజాగోపాల్ చెప్పుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమలం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకోబోతున్నట్లు అధి కారికంగా ప్రకటించారు. రాజీనా మా అనంతరం మొదటిసారి మొయి నాబాద్‌లోని తన ఫామ్ హౌస్ వేదికగా మీడియా మీట్ నిర్వహించి.. అసలు తాను రాజీనామా ఎందుకు చేయాల్సి వచ్చింది..? ఎందుకు కాంగ్రెస్‌లోకి మళ్లీ ఎందుకు చేరాల్సి వచ్చిందనే విషయాలను వివరించారు.

మిగతా 2లో

## కాంగ్రెస్‌లో చేరుతున్నా

మిగతా 2లో



- కెసిఆర్ నియంతృత్వ పాలనను అంతమొందించడమే లక్ష్యం
- ఏనాడు స్వార్థ రాజకీయాల కోసం ఆరాటపడలేదు
- ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే నిర్ణయం తీసుకునా
- కాంగ్రెస్ చేరిన తరువాత ఆదరించాలని కోరుతున్నా : రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్25 **జనవాహిని**

కెసిఆర్ కుటుంబ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలనే నా ఆశయం మరో ఐదు వారాల్లో నెరవేరుతుందని భావిస్తున్నానని మునుగోడు మాజీశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నట్టు స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఏడాదిన్నర క్రితం తెలంగాణలో అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగిన బిజెపి, ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో కొంత డీలా పడిందన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు అధికార బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను భావిస్తున్నానని తెలిపారు. అందుకే నేను కూడా తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నానన్నారు.



2లో

## కాంగ్రెస్ వల్లే దేశం, తెలంగాణవెనకబాటు

- 11సార్లు అవకాశం ఇచ్చినా కాంగ్రెస్ బేకార్
- మళ్లీ ఒక్క ఛాన్స్ అంటూ నమ్మబలికే యత్నాలు
- మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేసిన కెటిఆర్

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ



దిల్లీ: **జనవాహిని**

తెలంగాణలో భాజపా-జనసేన పొత్తు, సీట్ల సర్దుబాటుపై చర్చించేందుకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటికే కిషన్‌రెడ్డి, లక్ష్మణ్.. పవన్ కల్యాణ్‌ను కలిసి తెలంగాణలో

భాజపాకు మద్దతివ్వాలని కోరారు. తెలంగాణలో పోటీ చేయాలని జనసేన కూడా సన్నద్ధమవుతున్న తరుణంలో.. ఇరు పార్టీల మధ్య పొత్తుపై ఈ భేటీలో స్పష్టత వచ్చే అవకాశముంది.

జనవాహిణి

గురువారం 26 -10-2023

# బిజెపి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నా

(మొదటి పేజి (తరువాయి)

.తెలంగాణలో అవినీతి అరాచక నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడే శక్తి భారతీయ జనతా పార్టీకే ఉందని భావించి 15 నెలల క్రితం నేను మునుగోడు ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన విషయం అందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. గత ఏడాది అక్టోబర్ నెలాఖరున మునుగోడు అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిషా, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా ఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి అధికార బీఆర్ఎస్‌ను ఓడించినంత పని చేశానన్నారు. ఒక రాజకీయ యుద్ధం మాదిరిగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ 100 మంది ఎమ్మెల్యేలు మరో వంద మంది ఇతర సీనియర్ నేతలను ప్రచారంలోకి దింపి వందల కోట్లు ఖర్చు చేసి, భారీ స్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడినప్పటికీ స్వల్ప తేడాతో నెగ్గి, నైతికంగా ఓడిందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో నా విజయం కోసం ప్రయత్నించిన బిజెపి నేతలు కార్యకర్తలు శ్రేయోభిలాషులందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అవినీతిలో మునిగిన కేసీఆర్ సర్కారుపై కేంద్రం చర్యలు తీసుకుంటుందన్న తెలంగాణ ప్రజల కోరిక నెరవేరకపోవడంతో రాష్ట్రంలో రాజకీయ సమీక రణాలు మారుతూ వచ్చాయని తెలిపారు. అధికార బి.ఆర్.ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపి ఎదగలేక పోవడంతో ఆ స్థానంలోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. సకల జనుల పోరాటంతో సాకారమైన ప్రత్యేక తెలంగాణ పదేళ్ల కెసిఆర్ సర్కారు అరాచక పాలనతో గాడి తప్పిందని ఆరోపించారు. అధికార మార్పును కోరుకుంటున్న తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే నేను కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే బిజెపికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా నాకు నియంతృత్వ కేసీఆర్ సర్కారుపై యుద్ధం చేసే అవకాశం కల్పించిన బిజెపికి ధన్యవాదాలు తెలిపారు. కెసిఆర్ సర్కారుపై యుద్ధం చేయాలని ప్రోత్సహించిన కేంద్ర మంత్రి అమిత్ షాకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనల మేరకు పార్టీ మారాలని నేను తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి పెద్దలు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని చెప్పారు. నాడు కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరినా, నేడు బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి మారుతున్నా లక్ష్యం మాత్రం ఒకటేనని కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచక, అప్రజాస్వామిక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయడమే లక్ష్యమన్నారు. నేను ఏనాడూ పదవుల కోసం ఆరాటపడలేదని, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసమే తపన పడ్డానని పేర్కొన్నారు. నియంత కెసిఆర్ పాలనను అంతమొందించేందుకు కాంగ్రెస్‌లో చేరుతున్న నన్ను ఆదరించాలని రాష్ట్ర ప్రజలని కోరుతున్నానని తెలిపారు.

# పిసిసి చీఫ్ రేవంత్‌తో వ్యక్తిగత విభేదాలు లేవు

(మొదటి పేజి (తరువాయి)



ఇదే మీడియా ముఖంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గురించి కూడా మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే గజ్వేల్‌లో కేసీఆర్ పై పోటీ చేస్తాను. కేసీఆర్‌కు దమ్ముంటే మునుగోడులో పోటీచేసి గెలవాలని సవాల్ విసురుతున్నాను. అధిష్టానం అవకాశం ఇస్తే కేసీఆర్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని అన్నారు. అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో 27వ తేదీన కాంగ్రెస్‌లో చేరుతున్నాను. మునుగోడు, ఎల్బీ నగర్ టికెట్ ఇస్తానని బీజేపీ చెప్పింది. బీజేపీకి నేను పనికిరాను అని అధిష్ఠానానికి చెప్పాను. నాకు టికెట్ వద్దని అధిష్ఠానానికి క్లియర్‌కట్‌గా చెప్పాను. కమ్యూనిస్టులను మోసం చేసింది కేసీఆర్. టికెట్ కోసం కాంగ్రెస్‌లోకి రావడం లేదు. రాష్ట్రంలో నియంత పాలన పోవాలంటే కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలి. నేను ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అయ్యాను.. ఇంకేం పదవులు కావాలి నాకు..?. బీజేపీ– బీఆర్ఎస్ ఒకటే. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అంటే ఇప్పటికీ గౌరవం ఉంది. కాంగ్రెస్ మహాస ముద్రం. బీజేపీలోనే ఉండాలని నిన్నటి వరకు అనుకున్నాను. సర్వేలు, ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నాయి. ప్రజల మనిషిని కాబట్టి ప్రజలు చెప్పినట్టే వింటాను' అని రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. మునుగో డులో ఓడిపోయినప్పుడు బాధపడలేదు. ఏ తప్పు చేయకుండా, మచ్చ లేకుండా నిజాయితీగా పనిచేశాను. నేను అమ్ముడు పోయానని కొందరు అన్నప్పుడు బాధపడ్డాను. దిగజారి నాపై విమర్శలు చేసినందుకు మనసులో ఏడ్చాను. నాపై విమర్శలు చేసిన వారు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారు..?. నాపై ఆరోపణలు చేసిన వారు గుండెపై చేయి వేసుకొని సమాధానం చెప్పాలి. నన్ను కొనగలిగే శక్తి పుట్టలేదు.. పుట్టబోదు. నేను ఎక్కడ రాజీ పడలేదు. నా జీవిత ఆశయం కేసీఆర్‌ను గద్దె దించడమే. చేతిలో చిల్లిగవ్వ లేని కేసీఆర్ ఇప్పుడు లక్షల కోట్లు దోచుకున్నాడు. కేసీఆర్ మొహంలో రక్తం లేదు. ఓడిపోతామనే భయం కేసీఆర్‌లో కనిపిస్తోంది. ఉద్యమంలో పని చేసిన వాళ్ళని కలిసి తప్పు చేశామని కాళ్ళు పట్టుకుంటున్నారు. బావ బామ్మర్ధులు కలిసి చిన్న చిన్న నాయకులను కూడా కొనే ప్రయత్నం చేస్తున్నారు' అని కేసీఆర్‌పై రాజగోపాల్ విమర్శల వర్షం కురిపించారు.

## కాంగ్రెస్ వల్లే దేశం, తెలంగాణ వెనకబాటు

హైదరాబాద్,అక్టోబర్25: కాంగ్రెస్ బేకార్ పార్టీ అని, వాళ్లు ఫెయిల్ కావడంతో పాటు తెలంగాణ ను, దేశాన్ని వెనక్కి తీసుకెళ్లారని మంత్రి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇదివరకే 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. అయితే తెలంగాణలో ప్రతి జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశాం, కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పరిస్థితి ఎందుకు లేదో కాంగ్రెస్ అగ్రనేతలు చెప్పాలంటూ నిలదీశారు. మంత్రి కేటీఆర్ బుధవారం జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. దేశ ప్రజలు ఎన్నోసార్లు కాంగ్రెస్ కు ఛాన్స్ ఇచ్చారని, మరో అవకాశం ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. తెలంగాణలోనూ ఇదే సీన్ రిపీట్ అయింది. రాహుల్ గాంధీ ముందుగా మల్లికార్జున ఖర్గేను పార్టీ అధ్యక్షుడిగా గుర్తించాలన్నారు. 2014, 2018 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అంటే ఏంటో తెలంగాణను చూసి నేర్చుకోవాలి. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారింది. దేశంలో తలసరి ఆదాయం అధికంగా ఉన్న రాష్ట్రం తెలంగాణ.. బీఆర్ఎస్ పాలనకు ఇది నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ లాంటి బేకార్ పార్టీ చెప్పే మాటల్ని నమ్మే స్థితిలో ఎవరూ లేరని తెలుసుకుంటే వారికే మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కేటీఆర్ అన్నారు. పెద్దపల్లికి చెందిన కాంగ్రెస్ నేతలు బుధవారం బీఆర్ఎస్ లో చేరారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నేతలు సత్యనారాయణరెడ్డి, రామ్మూర్తి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ను నమ్మితే కర్ణాటక తరహాలోనే తెలంగాణ ప్రజలు మోసపోతారంటూ హెచ్చరించారు. రైతులకు కేవలం 3 గంటలు కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీ కావాలో, 24 గంటలు అన్నదాతలకు విద్యుత్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు.

# నర్సాపూర్‌పై వీడిన ఉత్కంఠ

హైదరాబాద్,అక్టోబర్25

:నర్సాపూర్ అభ్యర్థి ఎంపికపై గత కొద్దిరోజులుగా బీఆర్ఎస్‌లో సాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. సీఎం కేసీఆర్ ఒకేసారి 115 మంది అభ్యర్థులు ప్రకటించారు. కానీ కొన్ని సీట్లను పెండింగ్‌లో పెట్టారు. దీంతో ఈ సీట్లపైనే అసలు సిసలైన హైడ్రామా నడిచింది. మొన్నటి దాకా జనగామ సీటు ఎవరికి ఇస్తారంటూ చర్చ నడిచింది. చివరికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సొంతం చేసుకున్నారు. జనగామ సీటులాగానే నర్సాపూర్ అభ్యర్థి ఎంపికపై కూడా తీవ్ర ఉత్కంఠ సాగింది. ప్రస్తుత ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఇస్తారా? లేదంటే సునీత లక్ష్మారెడ్డికి ఇస్తారా? అన్న ఆసక్తి చోటుచేసుకుంది. తీవ్ర కసరత్తు తర్వాత నర్సాపూర్ సీటుపై సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డి పేరును ఖరారు చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి సునీతకు కేసీఆర్ బీఫామ్ అందచేశారు. మదన్ రెడ్డికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో కొద్ది రోజులుగా నర్సాపూర్ టికెట్‌పై సాగుతున్న ఉత్కంఠకు తెరపడినట్లైంది. చివరకు సునీతా లక్ష్మారెడ్డిని నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేసీఆర్ ఖరారు చేశారు. అనంతరం ఆమెకు బీ–ఫామ్ అందజేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ కీలక సభ్యులు ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నర్సాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మదన్ రెడ్డికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. పార్టీలో అంతర్గత సర్దుబాటు చేస్తూ, అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో భేటీ అయిన పార్టీ కోర్ కమిటీ సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సునీతా లక్ష్మారెడ్డిని నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేసీఆర్ ఖరారు చేశారు. అనంతరం ఆమెకు బీ–ఫామ్ అందజేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ కీలక సభ్యులు ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. మదన్ రెడ్డి నాతో పార్టీలో మొదటినుంచి కొనసాగుతున్న సీనియర్ నాయకుడు. 35 ఏండ్ల నుంచి నాతో సన్నిహితంగా కొనసాగుతున్న నేతగా నాకు అత్యంత ఆప్తుడు. నాకు కుడి భుజం లాంటివాడు. సోదర సమానుడు. పార్టీ ఆలోచనలను గౌరవించి నర్సాపూర్ ఎన్నికలను తన భుజ స్కందాలమీద వేసుకుని సునీత లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత తీసుకున్నందుకు సంతో షంగా ఉంది. ప్రస్తుతం కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా కొనసాగుతున్న పార్లమెంటరీ స్థానం నుండి మదన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ కీలక సభ్యులకు, కార్యవర్గానికి అభినందనలు. వారి సీనియార్టీని పార్టీ గుర్తించి గౌరవించి నందుకు పార్టీ ముఖ్య కార్యవర్గాన్ని అభినందిస్తున్నాను. మెదక్ జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా కేవలం నర్సాపూర్‌లోనే కాకుండా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వారు పాపులర్ లీడర్. వివాద రహితుడైన మదన్ రెడ్డి సేవలను పార్టీ మరింత గొప్పగా వినియోగించుకోవాల్సి ఉంది. చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకుంటూ కీలక సమయంలో ఐక్యంగా ముందుకు పోవడం ద్వారా మదన్ రెడ్డి పార్టీ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారు. వారికి నా ధన్యవాదాలు అభినందనలు' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తెలిపారు.

# ప్రచారంలో పదనిసలు

హైదరాబాద్,అక్టోబర్2: ఎన్నికల ముందు చ ఇత్రవిచాత్రాలు మామూలే. ఎదుటి వారిని ఆత్మరక్షణలో పడేయం సర్వసాధారణం. తాజాగా అలాంటిదే ఒకటి ఇప్పుడు అందరినీ ఆకర్శిస్తున్నది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్–కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు తప్పేలా లేదు. ఏ చిన్నపాటి అవకాశం వచ్చినా సరే సువర్ణావకాశంగా మలుచుకుని నేతలు ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ–బీఆర్ఎస్‌లు రెండూ ఒక్కటే అనే విషయాన్ని జనాల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో బీజేపీ– బీఆర్ఎస్‌ల లగ్గం పిలుపు పేరుతో కాంగ్రెస్ పార్టీ పెండ్లి కార్డును విడుదల చేసింది. తెలంగాణ అమరవీరుల ఆత్మఘోశ అంటూ కార్డులో పేర్కొంది.తాజాగా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటే అనే ప్రచారాన్ని మరింత వినూత్నంగా ముందుకు తీసుకువెళ్తోంది. 'ప్రేమలో బీఆర్ఎస్ – బీజేపీ' అంటూ వెడ్డింగ్ కార్డులను ముద్రించి పంచుతూ ఉంది. కార్డు లోపల లగ్గం వేడుక అని.. రాజకీయ బాగోతమేసే వారి ఇంట ఉంటుందని ప్రచురించారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో లగ్గం ఉంటుందని ఎద్దేవా చేస్తూ ప్రచురించారు. బీజేపీ, బీఆర్ఎస్ లగ్గం పిలుపు.. తెలంగాణ అమరవీరుల ఆత్మఘోషతో.. ముహూర్తం 2023 సార్వత్రిక ఎన్నికల్లో.. బీఆర్ఎస్, బీజేపీల పెండ్లి, నక్షత్రం: కవితపై కరుణ నక్షత్రంలో, పిలిశెటోళ్లు.. మోదీ, కేసీఆర్, తెలంగాణ మంత్రులు' అని వెడ్డింగ్ కార్డులో ముద్రించారు. అంతేకాకుండా, ఈ వెడ్డింగ్ కార్డులను తెలంగాణ కాంగ్రెస్ ట్విటర్ అధికారిక ఎక్స్‌లో కూడా పోస్ట్ చేశారు. ముందు నుంచి బీఆర్ఎస్ – బీజేపీ రెండు పార్టీలు ఒకటే అని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే.

## చంద్రబాబు అరెస్ట్‌పై సాక్ష్యాధారాలు ఉన్నాయి

తప్పు ఆపాదిస్తున్నారా? భువనేశ్వరి చెప్పాలని డిమాండ్ చేశారు..

ఇక, మద్యం అమ్మకాలపై బీజేపీ అధిష్ఠానికి, కేంద్ర ప్రభుత్వానికి పురంధేశ్వరి ఫిర్యాదు చేయడంపై స్పందించిన బొత్స.. మద్యం అమ్మకాలపై పురంధేశ్వరి కేంద్రానికి ఫిర్యాదు చేశారు.. దానిపై ఎలాంటి దర్యాప్తు చేపట్టినా మాకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.. మరోవైపు.. రాష్ట్రంలో నెలకొన్న కరువుపై అన్ని చర్యలు చేపడుతున్నాం అన్నారు. అన్ని విధాలా సామాజిక న్యాయం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. గత ప్రభుత్వంలో సామాజిక న్యాయం జరగలేదని విమర్శించారు.

ఇక, టీడీపీ, జనసేన ప్రజల్లో లేదు, తుడిచిపెట్టుకుపోయిందన్నారు. ఏదో బలం ఉందని చూపించుకునేందుకు టీడీపీ, జనసేన పార్టీలు తాపత్రయ

పడుతున్నాయి.. మేం ఏం తప్పు చేశామో, మమ్మల్ని ఎందుకు ఆదరించకూడదో చెప్పాలని సవాల్ చేశారు.. మొత్తంగా.. ఒకే సారి పురంధేశ్వరి, భువనేశ్వరికి కౌంటర్ ఇచ్చారు మంత్రి బొత్స సత్యనారాయణ.

## వెలుగులోకి 8 కొత్త వైరస్‌లు?!

న్యూఢిల్లీ,అక్టోబర్25: కరోనా మహమ్మారి సృష్టించిన అలజడి ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కంటికి కనిపించని ఈ మాయదారి వైరస్ యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. సమాజం మొత్తం స్థంభించిపోయింది. అన్ని రంగాలపై ప్రభావం చూపిన కోవిడ్19 వైరస్ చైనాలో వెలుగులోకి వచ్చిన విషయం ప్రపంచానికి తెలిసిందే. అయితే తాజాగా ఓ వార్త మరోసారి ప్రపంచాన్ని భయపెడుతోంది. చైనాకు చెందిన శాస్త్రవేత్తలు హైనాన్‌లో ఎనిమిది కొత్త వైరస్‌లను గుర్తించారు. ఇప్పుడీ వార్త అలజడి రేపుతోంది. అయితే ఈ వైరస్ జాతులను ఆపకపోతే మనుషులకు సోకే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాస్త్రవేత్తలు చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు చైనా ప్రభుత్వం నిధులు సమకూరుస్తోంది. ఈ అధ్యయనంలో తేలిన వివరాలను శాస్త్రవేత్తలు వైరోలాజిక సినికా అనే జర్నల్‌లో ప్రచురించారు. ఎలుకల నుంచి సేకరించిన షాంపిల్స్‌లో శాస్త్రవేత్తలు ఈ వైరస్‌లను గుర్తించారు. ఇందులో బాగంగా శాస్త్రవేత్తలు 2017 నుంచి 2021 మధ్య హైనాన్‌లో ఉన్న ఎలుకల నుంచి 682కిపైగా గొంతు నమూనాలను సేకరించి ల్యాబ్‌లో పరీక్షించారు. ఈ పరీక్షల్లో కొత్తగా 8 వైరస్‌ల ఉనికి ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటిలో బీటా కోరోనావైరస్ అనే కరోనావైరస్ కుటుంబానికి చెందిన వైరస్ ఉండడం ఇప్పుడు అందరినీ షాక్‌కి గురి చేస్తోంది. ఈ ఎలుకల్లో కరనో వైరస్‌లు, ఫ్లేవి వైర్‌లు, పార్వో వైరస్‌లు, ఆస్ట్రో వైరస్‌లు ఉన్నట్లు గుర్తించారు. ఇక జాండిల్స్, డెంగ్యూకి కారణమయ్యే కొత్త ఫ్లేవి వైరస్‌లు కూడా ఎలుకల్లో ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఇక ఎలుకల్లో గుర్తించిన పార్వో వైరస్‌లు మనుషుల్లో ఫ్లూ, అర్థరైటిస్ వంటి లక్షణాలకు దారి తీస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇక చర్మం, శ్లేష్మ పొరల్లో నిరంతర ఇన్‌ఫెక్షన్లకు కారణమయ్యే రెండు పాలిల్లోమా వైరస్‌లను సైతం గుర్తించారు. పొడవాటి తోక కలిగిన ఎలుక జాతుల్లో కొత్త ఫ్లేవి వైరస్, పార్వో వైరస్‌లు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ వైరస్‌లు ఎలుకల నుంచి మనుషులకు వ్యాపించే అవకాశం ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే వీటి వ్యాప్తికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.

## గాజాకు భారత్ భారీ సాయం

మానవతా దృక్పధాన్ని చాటిన భారత్

న్యూఢిల్లీ,అక్టో~~బర్25 ఐక్యరాజ్యసమితిలో భారత డిప్యూటీ ప్రతినిధి, రా~~యబారి ఆర్. రవీంద్ర బుధవారం గాజా స్ట్రిప్‌లోని పౌరులకు మానవతా సహాయం పంపడానికి న్యూఢిల్లీ చేస్తున్న ప్రయత్నాలను ఆయన వివరించారు. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం, ఈ ప్రాంతానికి 38 టన్నుల ఆహారం, క్లిష్టమైన వైద్య పరికరాలను పంపినట్లు పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య జరుగుతున్న పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి బహిరంగ చర్చలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సందర్భంగా రవీంద్ర ఈ ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో శత్రుత్వాల తాజా అధ్యాయంపై బహిరంగ చర్చకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కి కృతజ్ఞతలు తెలుపుతూ, క్షీణిస్తున్న భద్రతా పరిస్థితి, కొనసాగుతున్న వార్‌లో పౌరులు పెద్ద ఎత్తున నష్టపోవడంపై భారతదేశం తీవ్ర ఆందోళన చెందుతోందని అన్నారు. పెరుగుతున్న మానవతా సంక్షోభం కూడా అంతే భయంకరంగా ఉందని ఆయన అన్నారు. ఇజ్రాయిల్, హమాస్ యుద్ధం నడుమ గాజాలోని సాధారణ పాలస్తీనా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. మరోవైపు ఇజ్రాయిల్ గాజా స్ట్రిప్ ని దిగ్భంధించింది. ఉత్తర గాజాలోని ప్రజలను సురక్షితమైన దక్షిణ ప్రాంతాలకు వెళ్లాలని సూచించడంతో, ఆ ప్రాంతంలోని 10 లక్షల మందిలో 7 లక్షల మంది దక్షిణ వైపు వెళ్లారు. యుద్ధంతో తల్లడిల్లిపోతున్న గాజా ప్రజలకు భారత్ కూడా ఆపన్నహస్తం అందించింది. పాలస్తీనా ప్రజల కోసం దాదాపుగా 6.5 టన్నుల వైద్యసాయాన్ని, 32 టన్నుల విపత్తు సహాయ సామాగ్రిని పాలస్తీనాకు చేరవేర్చింది. అయితే ఈజిప్టు గుండా గాజాలోకి ఈ సాయం చేరుతుంది. భారతదేశం పాలస్తీనా ప్రజలకు మందులు, పరికరాలతో సహా 38 టన్నుల మానవతా వస్తువులను పంపిందని అన్నారు. ఈ దేశాల మధ్య చర్చలు జరిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంతంలో మా యుటిలిటీల పెరుగుదల భయంకరమైన మానవతా పరిస్థితిని మరింత తీవ్రతరం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో అక్టోబర్ 7న జరిగిన ఉగ్రదాడులు దిగ్భ్రాంతికి గురిచేశాయని, వాటిని భారత్ నిర్ద్వంద్వంగా ఖండించిందని ఐరాసలో డిప్యూటీ శాశ్వత రాయబారి పేర్కొన్నారు. ప్రాణనష్టం, అమాయక బాధితులు, వారి కుటుంబాల కోసం ప్రార్ధనలు చేసి తన సంతాపాన్ని తెలియజేసిన మొదటి ప్రపంచ నాయకులలో ప్రధాని నరేంద్ర మోడీ ఒకరు అని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ఈ తీవ్రవాద దాడులను ఎదుర్కొంటున్నప్పుడు వారి సంక్షోభ సమయంలో మేము వారికి సంఘీభావంగా నిలిచామని రవీంద్ర అన్నారు. గాజాలోని అల్ హలీ ఆసుపత్రిలో అనేక వందల మంది పౌరులు మరణించారు. వేలాది మంది గాయపడిన విషాదకరమైన ప్రాణనష్టంపై మేము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసాము. బాధిత కుటుంబాలకు మా హృదయపూర్వక సానుభూతి, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాము అని ఐక్యరాజ్యసమితిలో భారతదేశ డిప్యూటీ శాశ్వత రాయబారి తెలిపారు.

## సాగునీటిని వెంటనే విడుదల చేయాలి

గుంటూరు,అక్టోబర్25 అమరావతి మేజర్‌కు సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో ప్రదర్శన చేపట్టారు. స్థానిక కచేరి సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ర్యాలీ అనంతరం తహశీల్దార్ జియా, నీటిపారుదల శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరుతడి పంటలకు ఇవ్వడానికి సరిపడా నీరు నాగార్జునసాగర్‌లో ఉన్నాయని, పంటలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇప్పుడు నీరివ్వకుంటే పైర్లు ఎండిపోతాయని చెప్పారు. కార్యక్రమంలో బి.ఆంజనేయులు, కె.వసంతరావు, బి.వెంకటేశ్వరరావు, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

# మేము సవాల్ చేసినా ప్రభుత్వం స్పందించలేదు

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి

విజయవాడ,అక్టోబర్25 :ఏపీలోని డిస్టలరీస్ యజమానుల వివరాలు ఇవ్వగలరా? అని మేము సవాల్ విసిరామని.. కానీ ప్రభుత్వం స్పందించ లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ బెవరెజెస్ కార్పోరేషన్ వద్ద 100కు డిస్టలరీ కంపెనీల నమోదయ్యాయని, కానీ 74 శాతం మద్యం సరఫరాను కేవలం 16 కంపెనీలే చేస్తున్నాయన్నారు. అదాన్ డిస్టలరీస్ 2019లో మొదలైందని, రూ. 1164 కోట్ల మేర మద్యం సరఫరా ఆర్డర్ అదాన్ కంపెనీకే ఉన్నాయన్నారు. అదాన్ కంపెనీ వెనుక ఎంపీ విజయ సాయి రెడ్డి ఉన్నారని, ఈ రెండు కంపెనీలను అదాన్ బలవంతంగా చేజిక్కించుకుందని ఆమె ఆరోపించారు. చింతకాయల రాజేష్, పుట్టా మహేష్ వంటి వారికి చెందిన సంస్థలను బలవంతంగా అదాన్ కంపెనీ చేజిక్కించుకుందన్నారు. ఎస్పీవై అగ్రోస్ సంస్థకు రూ. 1800 కోట్ల మేర సరఫరా ఆర్డర్స్ ఉన్నాయని, ఈ సంస్థ వెనుక మిథున్ రెడ్డి ఉన్నారని పురంధరేశ్వరి ఆరోపించారు. ప్రకాశం జిల్లాలో



పెర్ల్ డిస్టలరీస్ దీన్ని సీఎం జగన్ సన్నిహితులు బలవంతం పెట్టి సబ్ లీజుకు తీసుకున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి మద్యం సరఫరా చేసే కంపెనీల జాబితా.. ఆ కంపెనీల ఓనర్ల జాబితా ఇవ్వాలంటే ఇవ్వలేదని, ఇప్పుడు మేమే ఆ వివరాలు బయట పెట్టామన్నారు. దశలవారీ మద్య నిషేధం చేస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారని, మద్యం తయారీదారులు, అమ్మకం దారులను ఏడేళ్ల పాటు జైలుకు పంపుతామన్నారని.. ఇప్పుడు మద్యం తయారీదారుల జాబితా విడుదల చేశామని.. వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారని పురంధరేశ్వరి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లెక్కల్లోకి రాని మద్యం డబ్బుల వివరాలేవి?

.. మద్య నిషేధం అమలు చేయబోమని చెప్పి మరీ మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారన్నారు. ఫోన్ పే.. గూగుల్ పే వంటివి మద్యం దుకాణాల్లో ఎందుకు కన్పించవని పురంధరేశ్వరి నిలదీశారు. ఏపీలో అప్పుల భారాలపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసి ప్రభుత్వం చేస్తున్న అప్పులపై ఫిర్యాదు చేశామని దగ్గుబాటి పురంధరేశ్వరి చెప్పారు. పార్లమెంట్‌లో చేసిన ప్రకటన ఆధారంగా ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని వివరించామన్నారు.
కార్పోరేషన్లు, రాష్ట్ర ఆస్తులను తనఖా పెట్టి అప్పులు తెచ్చారని, ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. సీరియల్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్, ఐటీ, ఈడీ ద్వారా మద్యం కుంభ కోణాలపై విచారణ చేపట్టాలని కేంద్రమంత్రికి వినతి పత్రం ఇచ్చామని దగ్గుబాటి పురంధరేశ్వరి పేర్కొన్నారు.

## ఇంగ్లండ్‌తో మ్యాచ్‌కు పాండ్యా డౌటే

## గాయం తగ్గితే తప్ప బయటకు రాలేని స్థితి

ముంబై,అక్టోబర్25: ఇటీవలే బంగ్లాదేశ్‌తో ముగిసిన మ్యాచ్‌లో గాయపడి న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు దూరమైన టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్యా తదుపరి పోరులో అందుబాటులో ఉంటాడా..? వచ్చే ఆదివారం లక్నో వేదికగా ఇంగ్లండ్‌తో జరుగబోయే మ్యాచ్‌లో హార్ధిక్ ఆడతాడా..అన్న వాటికి సమాధనం లేదు. అతను కోలకుంటే తప్ప బిసిసిఐ దీనిపై స్పందించేలా లేదు. హార్ధిక్‌కు అయిన గాయం పెద్దదేమీ కాదని.. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్న హార్ధిక్, వచ్చే ఆదివారం సెలక్షన్‌కు అందుబాటులో ఉంటాడని బీసీసీఐ ప్రతినిధి ఒకరు తెలిపారు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత నేరుగా పూణె నుంచి బెంగళూరుకు వెళ్లిన పాండ్యా అక్కడ యూకేకు చెందిన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నాడు. అతడి గాయాన్ని పరిశీలించిన వైద్యులు స్కాన్ రిజల్ట్స్‌ను విశ్లేషించిన తర్వాత హార్ధిక్‌కు అయిన గాయం కేవలం బెణుకు మాత్రమే అని దానివల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. న్యూజిలాండ్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత భారత్‌కు విశ్రాంతి దొరకడంతో హార్ధిక్ కూడా ఎన్సీఏలోనే గడుపుతున్నాడు. త్వరలోనే అతడు భారత జట్టుతో కలవనున్నాడు. కాగా కివీస్‌తో పోరులో హార్ధిక్ లేకపోవడంతో టీమిండియా అతడి స్థానంలో సూర్యకుమార్ యాదవ్‌ను ఆడించింది. అయితే సూర్య మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేదు. మరోవైపు శార్దూల్ ఠాకూర్ స్థానంలో వచ్చిన మహ్మద్ షమీ.. ఐదు వికెట్లు తీసి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఒకవేళ హార్ధిక్ ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో తిరిగివస్తే సూర్యకుమార్ యాదవ్ మళ్లీ బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. అంతేగాక అతడు వస్తే భారత్‌కు మరో బౌలింగ్ ఆప్షన్ కూడా పెరుగుతుంది. మిడిలార్డర్‌లో కీలకమైన హార్ధిక్.. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌కల్లా పూర్తిస్థాయిలో కోలుకోవాలని టీమిండియా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## బంగారం ధరలపై యుద్ధ ప్రభావం

### మరింత పైకి ఎగబాకుతున్న ధరలు



న్యూఢిల్లీ,అక్టోబర్25: బంగారం ధరలు పరుగులు తీస్తున్నాయి. రానున్నది పెళ్లిళ్ల సీజన్ కావడంతో పట్టుకోవడం కష్టమే అనిపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం పది గ్రాముల బంగారం ధర స్వల్పంగా రూ.50 పెరిగి రూ.61,650కి చేరుకుందని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ తెలిపింది. ఇంతకు ముందుసెషన్ ట్రేడింగ్‌లో 24 క్యారట్స్ బంగారం ధర రూ.61,600 పలికింది. ఇజ్రాయెల్-హమస్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గ్లోబల్ మార్కెట్లలోనూ బంగారం ధర ఒడిదొడుకులకు గురవుతున్నది. కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ.74,500 వద్ద స్థిర పడింది. ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం డిసెంబర్ కాంట్రాక్ట్ డెలివరీ ధర రూ.332 తగ్గి రూ.60,267 పలికింది. కిలో వెండి ధర రూ.521 పతనమై రూ.71,554 వద్ద స్థిర పడింది.
అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం, వెండి ధరలు తగ్గిపోయాయి. ఔన్స్ బంగారం ధర 1975 డాలర్లు, ఔన్స్ వెండి ధర 22.92 డాలర్లు పలికింది. హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా ముంబైల్లో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.240 పెరిగి రూ.61,69లకు, ఆభరణాల తయారీలో వినియోగించే 22 క్యారట్ల బంగారం ధర రూ.200 పెరిగి రూ.56,550 వద్ద నిలిచింది. తమిళనాడు రాజధాని చెన్నైలో 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.160 పెరిగి రూ.61,910 పలుకగా, ఆభరణాల తయారీలో వాడే 22 క్యారట్ల బంగారం తులం రూ.150 పెరుగుదలతో రూ.56,750 వద్ద స్థిర పడింది.

## ఎస్సీల వర్గీకరణపై బిజెపి మోసం

హైదరాబాద్,అక్టోబర్25(ఆర్ఎన్ఎ): ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించాలని, వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టకపోతే తెలంగాణలో బీజే పీని అడ్రస్‌లేకుండా చేస్తామని ఎంఆర్పీఎస్ జాతీయ అధ్య క్షుడు మంద కృష్ణమాదిగ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ జరిగినప్పుడే మాదిగలకు భవిష్యత్ ఉంటుందన్నారు. ఎన్నికల్లో అగ్రవర్ణాల పార్టీల జెండాలు మోయడం ద్వారా ఆ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల మాదిగలకు ఒరిగిందేమి లేదన్నారు. వర్గీకరణ జరిగినప్పుడే మాదిగలకు న్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీరణ చట్టబద్ధత కల్పించకపోతే హైదరాబాద్‌లో విశ్వరూప సభ నిర్వహించనున్నట్టు చెప్పారు.

## ప్రజల సొమ్ము నీటిపాలు

### రీడిజైనింగే కొంపముంచింది: శ్రీధర్ బాబు



పెద్దపల్లి,అక్టోబర్25:ప్రజల సొమ్మును ప్రభుత్వం నీళ్లపాలు చేసిందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వంతెన కొంతమేరకు కుంగిన సంఘటనపై ఆయన స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం లోపభూయిష్టమని, దీనికి ప్రభుత్వం, ముఖ్య మంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్కువ సమయంలో నాణ్యత లేకుండా నిర్మాణం చేపట్టి గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కుంగిపోయిన బ్యారే జ్‌పై ఇప్పుడు ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అధికారులు చేసిన తప్పిదానికి అధికారులు బాధ్యత వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలని, రీడిజైనింగ్ సరికాదని చెప్పామని, ఇది మానవ తప్పిదమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన రీడిజైనింగ్ వల్లే కాళేశ్వరం నష్టదాయకంగా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి గుదిబండగా మారిందన్నారు. నాణ్యతాలోపం వల్లే మేడిగడ్డ బ్యారేజీ వంతెన కుంగిపోయిందని, డిజైన్లు తానే రూపొందించానన్న కేసీఆర్ ఇప్పుడెందుకు మాట్లాడరని ప్రశ్నించారు. గతేడాది వరదల్లో పంపుహౌసులు మునిగి భారీగా నష్టం వాటిల్లిందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతం అని కేసీఆర్, కేటీఆర్ పదేపదే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచానికే అద్భుతమని గొప్పలు చెప్పారు. రూ.30వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. తెలంగాణ ప్రజల సొమ్మును కేసీఆర్ గోదావరిలో పోశారని శ్రీధర్ బాబు విమర్శించారు.

## 40 ఏండ్లలోపు మహిళలకే ఎక్కువగా రొమ్ము క్యాన్సర్

హైదరాబాద్,అక్టోబర్25 :దేశంలోని 40 ఏండ్లలోపు మహిళలు 25శాతం రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు అపోలో హెల్త్ స్క్రీనింగ్ డేటా ఆధారంగా వెల్లడించింది. గ్లోబల్ మార్గదర్శకాల ప్రకారం 2018 నుంచి 2023వరకు ఐదేండ్ల పాటు పరిశోధించిన వివరాలు వెల్లడించింది. గత ఐదేండ్లలో సుమారు లక్షా 50వేల మంది 40ఏండ్లలోపు మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించగా 25శాతం మంది రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నట్లు రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసాన్ని పురస్కరించుకొని అపోలో హాస్పిటల్ వెల్లడించింది. అపోలో ప్రివెంటివ్ హెల్త్ సీఈవో డాక్టర్ సత్యశ్రీరామ్ మాట్లాడుతూ 40 ఏండ్లు పైబడిన మహిళలకు రెగ్యులర్‌గా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను నిర్వహించాలని గ్లోబల్ మార్గదర్శకాలు సూచిస్తున్నట్లు తెలిపారు. అపోలో ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్-రొమ్ము క్యాన్సర్ నిపుణురాలు, ఆంకోప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ మంజులరావు మాట్లాడుతూ పశ్చిమ దేశాలతో పోలిస్తే మనదేశంలో రొమ్ము క్యాన్సర్ మరణాలు పెరిగాయని పేర్కొన్నారు. ముందస్తుగా గుర్తిస్తే వ్యాధిని నివారించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 70 నుంచి 80 సీట్లు వస్తాయ్

### : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్25 ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్‌లో చాలా మంది చేరుతున్నారని, తన సోదరుడు రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక విషయం తనతో మాట్లాడలేదని.. అధిష్టానంతో మాట్లాడారని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తన సోదరుడే కాదని.. చాలా మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని, కర్ణాటకలో హామీ ఇచ్చిన పథకాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. సెకండ్ లిస్ట్ ఈరోజు పూర్తవుతుందని, రేపు విడుదల అవుతుందని చెప్పారు. 6 స్థానాల్లో మాత్రమే ఇబ్బందులు ఉన్నాయని, అక్కడ ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారని ఆయన అన్నారు. సీఈఒ ఫైనల్ అయ్యేవరకు బయట మాట్లాడకూడదని, గతంలోనే కాళేశ్వరంపై విచారణ జరపాలని ప్రధానికి లేఖ రాసామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వామపక్షాలకు నాలుగు సీట్లు అంటే తక్కువ కాదని, మిర్యాలగూడలో కూడా అడిగారని, అక్కడ ఓటు ఎంత వరకు ట్రాన్స్‌ఫర్ అవుతుందనేది చూడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 70 నుంచి 80 సీట్లు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పొత్తులపై బుధవారం సాయంత్రం క్లారిటీ వస్తుందన్నారు. రాహుల్ గాంధీ పేరు చెప్పే అర్హత కేటీఆర్‌కు లేదని, రాహుల్ గాంధీ కుటుంబానికి ఇల్లు కూడా లేదని, ఇప్పుడు మీ ఆస్తులెంత కేటీఆర్ అంటూ ప్రశ్నించారు. అధిష్టానం ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ చేస్తానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ నాణ్యతపై కేంద్ర బృందం క్షుణ్ణంగా పరిశీలన

హైదరాబాద్,అక్టోబర్25 మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ నాణ్యతపై కేంద్ర బృందం విచారణ నిర్వహించింది. క్షేత్ర స్థాయిలో పనుల పరిశీలన కోసం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులు రంగంలోకి దిగారు. గత రెండు రోజులుగా రాష్ట్రంలో కేంద్ర అధికారుల బృందం పర్యటిస్తోంది. మేడిగడ్డలో కుంగిన పిల్లర్స్‌ను నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు పరిశీలించారు. మరికాసేపట్లో హైదరాబాద్ జల సౌధాలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులతో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులు కీలక సమావేశం నిర్వహించనున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలో భేటీ జరగనుంది. జలసౌధలో రాష్ట్ర ఇరిగేషన్ అధికారులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అధికారులు, కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులతో చర్చ నిర్వహించనున్నారు.

## నిజామాబాద్‌లో 302 రైస్ కుక్కర్లు సీజ్

### ఇప్పటి వరకు రూ. 300కోట్లకుపైగా సొత్తును తనిఖీల్లో స్వాధీనం

నిజామాబాద్,అక్టోబర్25 ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, ఎన్నికల అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా అడ్డుకట్టవేయడానికి విస్తృత తనిఖీలు చేస్తూ ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదు, బంగారు, వెండిని సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రైస్ కుక్కర్లను తరలిస్తున్న వాహనాన్ని ఎన్నికల అధికారులు పట్టుకున్నారు. అందులో ఉన్న 302 రైస్ కుక్కర్లను సీజ్ చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వచ్చిన అనంతరం రూ.300కోట్లకుపైగా సొత్తును తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు రూ.307.02కోట్లు విలువైన నగదు, మద్యం, ఆభరణాలను పట్టుకున్నారు. అక్టోబర్ 9 నుంచి రూ.105.58కోట్లను స్వాధీనం చేసుకున్నారు. రూ.13.58కోట్ల విలువైన మద్యం, రూ.15.23కోట్ల విలువైన మత్తు పదార్థాలు, రూ.145.67 కోట్ల విలువైన ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ఓటర్లను ప్రభావితం చేసేందుకు సిద్ధం చేసిన రూ.26.93కోట్ల విలువైన ఇతర కానుకలను సైతం స్వాధీనం చేసుకున్నారు.

## బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న వలసలు

### - ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో భారీగా చేరికలు




జనగామ,అక్టోబర్25: బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన వడ్డెర సంఘం, కాంగ్రెస్ కు చెందిన పలువురు నాయకులు బుధవారం పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో రూపాని ఐలయ్య, రూపాని రాజు, ఇంద్రయ్య, జయబాబూ, లింగన్న, ప్రేమ్ సాగర్, సంపత్, నాగరాజు, వెంకన్న, నరేష్, ఉప్పులయ్య, చైతన్య, ఉపసర్పంచ్ వెలికట్ట సోమన్న, ఈరెంటి సాయి, వెలికట్ల మధు తదితరుల అధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం పెద్ద మంగ్యా తండాకి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు 70 మంది మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బుధవారం పాలకుర్తిలో బీఆర్ఎస్‌లో చేరారు. వాళ్లకి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే తొర్రూరు మండలం చీకటాయ పాలెం గ్రామానికి చెందిన సాధు చంద్రయ్య, తమ్మి మల్లికార్జున్, పల్లె సుమన్, మేర కృష్ణ, పొడిశెట్టి సంపత్, బాలగాని రాజు, పల్లపు యాకయ్య, ఓరుగంటి కుమార్ లు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## తెలంగాణ సంప్రదాయానికి ప్రతిబింబం అలయ్ బలయ్

హైదరాబాద్,అక్టోబర్25 రాజకీయ నేతలను ఏకతాటిపైకి తీసుకొచ్చే పండుగ అలయ్ బలయ్. ప్రతి ఏటా దసరా మరుసటి రోజు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే. కేశవరావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మీనాక్షీ లేఖి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు జానారెడ్డి, కంభంపాటి హరిబాబు, రాధా కృష్ణన్, వీ.హనుమంతరావు, ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారందరిని దత్తాత్రేయ శాలువాతో సన్మానించారు.

## నేడు జరిగే సిఎం ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నల్లగొండ,అక్టోబర్25 జిల్లాలోని మునుగోడులో నేడు జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సబ ఏర్పాట్లను పకలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, ఎస్పీ అపూర్వ రావుతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్, బందోబస్త్ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండొద్దన్నారు. మునుగోడులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పరిస్థితిని సమీక్షించారు. అలాగే పలు వాహనాల తనిఖీలను పరిశీలించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని, తనిఖీలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

### - జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

### - : మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట,అక్టోబర్2సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు ఇస్రార్ అహ్మద్ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ.. మంత్రి జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాను గత 10 సంవత్సరాలుగా ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు.

# రాష్ట్ర ప్రజా రక్షణ భేటీ బహిరంగ సభ ను జయప్రదం చేయండి

-అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి.

-ఈ ప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మించి కరువుతో అల్లాడిపోతున్న రైతులను ఆదుకోవాలి.

-ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.


-సిపిఎం.



డోన్ రాష్ట్రంలో అత్యంతవెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, మండల కార్యదర్శి కోయలకొండ నాగరాజు లు పిలుపునిచ్చారు. లౌకికవాదం ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న ప్రజారక్షణభేరి బస్సు యాత్ర పోస్టర్స్ ను బుధవారం పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాజెక్టులు నిర్మించాలని, కరువుతో అల్లాడిపోతున్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. విద్యుత్ యూనిట్ రూపాయికే ఇవ్వాలని, పేదలకు 300 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని కోరారు. స్మార్ట్ మీటర్ల బిగింపు, ట్రూఅప్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రూ.400కే గ్యాస్, రూ.60కే లీటర్ పెట్రోలు, డీజిల్ ఇవ్వాలని కోరారు. ఇసుక ఉచితంగా,ఒక తలకు పది కిలోల ఉచిత బియ్యం, పప్పు నూనెల సరఫరా, నిత్యావసర ధరల తగ్గించాలని డిమాండ్ చేశారు. పేదలకు రెండు సెంట్ల ఇల్లు, రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. నివాసిత ప్రాంతాల్లోనే ఇళ్లకు పట్టాలు, కొత్తకాలనీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో 'ప్రజా రక్షణ భేరి'లో భాగంగా ఈనెల 31న రాష్ట్రస్థాయి బస్సు జాత నంద్యాల పట్టణానికి విచ్చేస్తుంది. మంగళవారం రోజు సాయంత్రం 4-00 గంటలకు పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించబడుతుంది. కావున పట్టణ ప్రజలు, మేధావులు, కార్మికులు, కర్షకులు నిరుద్యోగులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి శివరాం ,రైతు సంఘం మండల కార్యదర్శి నాగమద్దయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షమిం బేగం, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ బాషా, అశోక్, సిపిఎం నాయకులు సుధాకర్ సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిస్ బ్యాంక్ లాభం ప్లస్

క్యూ2లో రూ. 5,864 కోట్లు




న్యూఢిల్లీ: ప్రైవేట్ రంగ దిగ్గజం యాక్సిస్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది.

జూలై-సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 10 శాతం బలపడి రూ. 5,864 కోట్లను తాకింది. వడ్డీ ఆదాయం పుంజుకోవడం ఇందుకు దోహదపడింది.

గతేడాది(2022-23) ఇదే కాలంలో రూ. 5,330 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 24,094 కోట్ల నుంచి రూ. 31,660 కోట్లకు ఎగసింది. నికర వడ్డీ ఆదాయం 19 శాతం వృద్ధితో రూ. 12,315 కోట్లకు చేరింది.ప్రపంచ భౌగోళిక, రాజకీయ ఆటుపోట్ల మధ్య భారత్ వృద్ధి బాటలోనే సాగుతున్నట్లు యాక్సిస్ బ్యాంక్ ఎండీ, సీఈవో అమితాబ్ చౌదరీ పేర్కొన్నారు.

ఎన్‌పీఏలు డౌన్

ప్రస్తుత సమీక్షా కాలంలో యాక్సిస్ బ్యాంక్ నికర వడ్డీ మార్జిన్లు 0.15% మెరుగై 4.11 శాతాన్ని తాకాయి. త్రైమాసికవారీగా స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 1.96% నుంచి రూ. 1.73 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు సైతం 0.41 % నుంచి 0.36 శాతానికి వెనకడుగు వేశాయి.

ఫలితాల నేపథ్యంలో ఈ షేరు బీఎస్ఈలో 1% నీరసించి రూ. 955 వద్ద ముగిసింది.

# శుభప్రద్ పటేల్ తో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి భేటీ

- మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఒక్కటైన యువ నేతలు
- ఇక తాండూర్ లో వార్ వన్ సైడే









తాండూరు జనవాహిని ప్రతినిధి :- తాండూరు లో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ తో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంత్రి కేటీఆర్ చొరవతో వీరిద్దరూ సమావేశమయ్యారు. వీరిద్దరి భేటీ చర్చనీయాంశంగా మారింది. తాండూరు లో తన గెలుపు కోసం కృషి చేయాలని శుభప్రద్ పటేల్ ని కోరారు. గతంలో నావల్ల పొరపాట్లు జరగాయని వాటిని దృష్టిలో పెట్టికోవద్దని కోరారు. తాండూర్ లో తాన గెలుపుకు పెద్దన్నలాగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశానుసారంగా తాండూరు లో రోహిత్ రెడ్డి గెలుపుకు తన వర్గం తో

కలిసి బేషరతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని శుభప్రద్ పటేల్ ధీమా ఇచ్చారు. గ్రామా గ్రామాన తన వెంట ఉన్న నాయకుల తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు.

# బీఆర్ఎస్‌కు మళ్లీ షాక్..!

- మొన్న మండల నేతలు
-నేడు పట్టణ నేతలు, కౌన్సిలర్ల చేరిక
- ఆహ్వానించిన కాంగ్రెస్ నేతలు

తాండూరు, జనవాహిని ప్రతినిధి :- వికారాబాద్ జిల్లాలోని తాండూరు బీఆర్ఎస్ పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. మొన్నటి వరకు నియోజకవర్గంలోని మండల నేతలు హస్తం గూటికి చేరితే.. నేడు పట్టణానికి చెందిన నేతలు, కౌన్సిలర్లు కారు దిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. తాండూరులోని కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం రాజకీయాలలో చర్చనీయాంశంగా మారింది. బుధవారం తాండూరు పట్టణానికి చెందిన నేతలు, బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, నాయకులు సాయిపుర్ బాల్ రెడ్డి, మసూద్, బోయరాజు, కౌన్సిలర్లు పట్లోల్ల నీరజ బాల్ రెడ్డి, బోయరవి, అబ్దుల్ రజాక్, కో ఆప్షన్ సభ్యుల అబ్దుల్ ఖవి, యువజన నాయకులు తాంద్ర రాకేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం

పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ గెలుపుకు అందరు కృసి చేయాలన్నారు. ఈ కార్యకరమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎయిర్‌పోర్ట్‌లో పెరిగిన జీఎమ్మార్ వాటా



హైదరాబాద్, అక్టోబర్ 25: హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మలేషియా ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్ వైదొలిగింది. జీఎమ్మార్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో తనకున్న 11 శాతం వాటాను జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్‌కు విక్రయించింది. ఒప్పందం విలువ 100 మిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా(మన కరెన్సీలో రూ.831 కోట్ల కంటే అధికం). మారిషస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన అనుబంధ సంస్థ మలేషియా ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్. దీంతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో జీఎమ్మార్ వాటా 63 శాతం నుంచి 74 శాతానికి చేరుకోనున్నది.

మిగతా వాటాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 13 శాతం ఉండగా, ఎయిర్‌పోర్ట్స్ అథార్టీ ఆఫ్ ఇండియా(ఏఏఐ)కి 13 శాతం వాటా ఉన్నది. ఈ వాటా కొనుగోలు ఒప్పందం పూర్తికావడానికి 135 రోజులు పట్టవచ్చని అంచనా. ఈ సందర్భంగా జీఎమ్మార్ గ్రూపు బిజినెస్ చైర్మన్(ఎయిర్‌పోర్ట్స్) జీబీఎస్ రాజు మాట్లాడుతూ..విమానాశ్రయ వ్యాపారంలో తొలి నుంచి వాటాదారుడిగా ఉన్న ఎంఏహెచ్‌బీ వైదొలగడం కొంత బాధగా ఉన్నదని, అయినప్పటికీ ఢిల్లీ, హైదరాబాద్ విమానాశ్రయ నిర్వహణలో టెక్నికల్‌గా సేవలు అందించనున్నట్టు తెలిపారు. అలాగే జీఎమ్మార్ గ్రూపు కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గంధీ మాట్లాడుతూ..విమానాశ్రయ వ్యాపారాన్ని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో జీహెచ్ఐఏఎల్‌లో అదనపు వాటాను కొనుగోలు చేసినట్టు చెప్పారు.

# నూతన ది గ్రిల్ థియరీ ప్రారంభోత్సం చేసిన సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.





ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 25, ఎమ్మిగనూరు పట్టణంలో వీవర్స్ కాలనీ గ్రౌండ్ ఎదురుగా ప్రోపరేటర్ ఇర్ఫాన్ ఆధ్వర్యం లో ఏ్పటుచేసిన నూతన ది గ్రిల్ థియరీని ముఖ్య అతిథులుగా హాజరైన నియోజక వర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సం చేశారు.ఈ సందర్భంగా ప్రోపరేటర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ నూతన ది గ్రిల్ థియరీని ముఖ్య అతిథులుగా హాజరైన నియోజక వర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మా నూతన ది గ్రిల్ థియరీ లో కస్టమర్ అభిరుచులు మేరకు బి బి క్యు,గ్రిల్ చికెన్,బర్గర్స్, మాక్టైల్స్, సాండ్విచ్ ఐటమ్స్, క్రిప్సి ఫ్రైడ్ చికెన్,
షావర్మ,రోల్స్, స్పెషల్ కంబోస్ తదితర ఐటమ్స్ హండ్రెడ్ పర్సెంట్ న్యాచురల్ చికెన్ ప్రొడక్ట్స్ లభించునని తెలిపారు. అలాగే స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోం డెలివరీ కూడా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి. నజీర్ అహ్మద్, మైనారిటీ నాయకులు రియాజ్ అహ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టా రంగయ్య, టౌన్ బ్యాంక్ చైర్మన్ కొమ్ము రాజు, వైసిపి నాయకులు పాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు

-మలేరియాతో అల్లాడుతున్న పట్టించుకోని అధికారులు



గూడూరు గూడూరు మండలం గుడిపాడు గ్రామంలో తాగు నీరుకు బదులు మురికి నీరు.. ఎస్సీ కాలనీ ప్రజల అవస్థలు పట్టించుకోలేని పంచాయతీ సెక్రెటరీ మరి పంచాయతీ సెక్రెటరీ కి ఎన్నిసార్లు బాధలు చెప్పుకున్న మాకేంటి సంబంధం అని చెప్పారంటూ ప్రజల మొరపెట్టుకున్నారు . ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు అధికారులు నాయకులు మాకు న్యాయం చేయలేదంటూ రోడ్డుపై ధర్నాకు దిగారు. ఎన్నికల ముందు నాయకులు ఏవేవో చెప్పారు కానీ అభివృద్ధి మాత్రం శూన్యం మురికి కాలువలు తీయలేని పరిస్థితి ఇకనైనా అధికారులు స్పందించాలని మరి ప్రజలు రోడ్డుపై భారీగా ధర్నాకు దిగారు. వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి సరైన న్యాయం మీకు అధికారుల ద్వారా చేస్తామని మాట ఇవ్వడంతో వారి మాటలు గౌరవిస్తూ బస్సులకు దారి విడిచారు.

# రాజగోపాల్ బాటలో డీకే అరుణ కూడా?

- బీజేపీ తరఫున గద్వాల నుంచి పోటీకి నో

-వేరే అభ్యర్థి ని నిలబెడితే మద్దతిస్తానని వెల్లడి

-డీకే అరుణ కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ ప్రచారం



, హైదరాబాద్: బీజేపీ కొత్త నేతల్లో కొందరు రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో పునరాలో చనలో పడ్డారనే ప్రచారం జరుగుతోంది .బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉన్న డీకే అరుణ కూడా ఆ బాటలో ఉన్నట్టు కనిపిస్తోందని నేతలు అంటున్నారు. బీజేపీ తరఫున గద్వాల నుంచి పోటీ చేస్తానన్న ఆమె ఇటీవల మాట మార్చారని ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి.అక్కడ ప్రతికూల పరిస్థితులు ఉన్నాయన్న అంతర్గత సమాచారంతో పోటీపై వెనక్కి తగ్గారని.. గద్వాల నుంచి బీసీ అభ్యర్థిని నిలబెడితే పూర్తి మద్దతు ఇచ్చి గెలిపిస్తానంటున్నారని పేర్కొంటున్నాయి. అసెంబ్లీకి పోటీ చేయాలని బీజేపీ జాతీయ నాయకత్వం పట్టుబడితే.. తన తల్లిగారి ప్రాంతమైన నారాయణపేట నుంచి పోటీ చేస్తానని సంకేతాలు ఇచ్చారని.. దీనిని ఆ నియోజకవర్గ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిసింది.ఈ క్రమంలోనే డీకే అరుణ పార్టీ మారే ఆలోచన చేస్తున్నారంటూ.. రాజగోపాల్‌రెడ్డి మాదిరిగా చివరి నిమిషంలో బీజేపీని వీడి, కాంగ్రెస్‌లో చేరే అవకాశాలను తోసిపుచ్చలేమంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. ఆమె కాంగ్రెస్‌లో మక్తల్ లేదా నారాయణపేట సీటు అడుగుతున్నట్టు కాంగ్రెస్ వర్గాల సమాచారం. ఇదే జరిగితే మహబూబ్‌నగర్ జిల్లాలో జితేందర్‌రెడ్డి మినహా గట్టి నాయకుడు ఎవరూ లేకుండాపోతారని బీజేపీ వర్గాలు అంటున్నాయి.

# పాఠశాల పరిసరాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

## -జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, అక్టోబరు, 25 : పాఠశాల పరిసరాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.బిబుధవారం కలెక్టరేట్ నుండి వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అధికారులు మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల తనిఖీల్లో భాగంగా సి.బెళగల్ మండలం, బురాన్ దొడ్డి -2 లోని ప్రభుత్వ పాఠశాల పరిధిలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు ఈ నెల 16 వ తేదీ తెలిసిందనీ, అయినా ఈ అంశానికి సంబంధించి చర్యలు తీసుకోవడంలో డిఈఓ, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అలసత్వం వహించారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలు చదివే పాఠశాలల్లో ఇలాగే జరిగితే చూస్తూ ఊరికే ఉంటారా అని కలెక్టర్ డీఈవో,ఎంఈవో ను ఆగ్రహం తో ప్రశ్నించారు..పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరు బాధ్యులు అని కలెక్టర్ ప్రశ్నించారు. ఈ అంశంపై కలెక్టర్ జిల్లా ఎస్పీ తో ఫోన్ లో మాట్లాడారు.. సంబంధిత పాఠశాల లో జరుగుతున్న విషయాన్ని ఎస్పీ కి వివరించి, చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఎస్పీ కి సూచించారు.బిసి, ఎస్సీ, కెజిబివి వసతి గృహాల్లో సరైన దుప్పట్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేయాలని మండల స్థాయిలో ఎంపిడిఓలను, జిల్లా స్థాయిలో బిసి సంక్షేమ, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులను, పిఓఎస్ఎస్ఎ ను ఆదేశించారు.. దుప్పట్ల అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమకూరుస్తామని కలెక్టర్ తెలిపారు..రాబోయే చలికాలం లో ఏ ఒక్క విద్యార్థి చలితో బాధపడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు..తుగ్గలి మండలం, జొన్నగిరి పాఠశాలలో లింగ వివక్షకు సంబంధించిన సమస్యను తనిఖీల్లో గుర్తించారని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని తుగ్గలి ఎంఈఓను ఆదేశించారు. అదే విధంగా కన్సిస్టంట్ రిథమ్ లో భాగంగా తనిఖీల్లో గుర్తించిన సమస్యలను ప్రతి రోజు తనకు వివరించాలని డిఈఓను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి సదరు క్యాంపులు పూర్తి అయిపోయిన తర్వాత వాలంటీర్ , ఎఎన్ఎం ఇంటింటికి వెళ్లి ఆరోగ్య శ్రీ యాప్ డౌన్లోడ్ చేయించాలని కలెక్టర్ ఎంపిడివో లను ఆదేశించారు.. గూడూరు, వెల్దుర్తి, మంత్రాలయం తక్కువ శాతం డౌన్లోడ్ చేసుకున్నారని, ఎక్కువ మందికి యాప్ డౌన్లోడ్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.హౌసింగ్ కు సంబంధించి ఇళ్ల నిర్మాణ విషయంలో పత్తికొండ, కౌతాళం, తుగ్గలి, కోసిగి, మంత్రాలయం, ఆదోని, హాలహర్వి తదితర మండలాలు పది రోజులుగా జీరో పురోగతి లో ఉన్నాయని, సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని హౌసింగ్ పిడిని కలెక్టర్ ఆదేశించారు. ఆప్షన్ త్రీ విషయంలో హాలహర్వి, కోసిగి, ఎమ్మిగనూరు, కౌతాళం తదితర మండలాలు ఇంకా పనులు ప్రారంభించలేదని సంబంధిత ఎంపీడీవోలను ప్రశ్నించారు.. సోక్ పిట్ లు ఐహెచ్ఎల్స్ ను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, ఈ కేవైసీ ప్రతి ఇంటికి చేయించాలని ఈ బాధ్యత ఎంపీడీవోలదే అని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రియారిటి బిల్డింగ్స్కు సంబంధించి అన్ని భవనాలను నవంబరు 30వ తేది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..భవన నిర్మాణాలను త్వరితగతిన స్టేజ్ కన్వర్షన్ చేయించాలని,


అలాగే పూర్తి అయిన భవనాలు సంబంధిత శాఖలకు అప్పగించే బాధ్యత త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని స్వాధీనపరచాలని, స్వాధీన పరుచుకోవడానికి ముందుకు రాని డిపార్ట్మెంట్ వారి పేర్లతో సహా కలెక్టర్ కు అందించాలని ఆదేశించారు.డ్వామాకు సంబంధించి అన్ని మండలాలకు 60 లక్షల రూపాయల పనులు మంజూరు అయ్యాయని, అందుకు సంబంధించి వర్క్ పూర్తి తో పాటు అన్ని వివరాలను పంపే ప్రక్రియను శుక్రవారం నాటికి పూర్తి చేయడంతో పాటు ఆధార్ సీడింగ్ కు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ కు సంబంధించి తక్కువ శాతం గ్రౌండింగ్ నమోదైందని, వీటిలో గ్రౌండింగ్ శాతం పెంచాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి 53 రూఫ్ లెవెల్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలన్నారు.నాడు-నేడు కు సంబంధించి వాలంటీర్లు ఇంకా 11,035 పిల్లలను సర్వే చేయాల్సి ఉందని, సదరు సర్వేను శుక్రవారం నాటికి పూర్తి చేయాలని, బేస్మెంట్ స్థాయిలో ఉన్న 38 అదనపు తరగతి గదుల ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యా శాఖకు సంబంధించి 5వ తరగతి నుంచి 6వ తరగతికి ఇంకా 559 విద్యార్థులు నమోదు కావాలని, 8వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 693 మంది విద్యార్థులు నమోదు కావాల్సి ఉందని, ఎంఈఓ లు ఈ అంశంపై చర్యలు తీసుకోవాలన్నారు.ఆడుదాం-ఆంధ్రాకు సంబంధించి అన్ని సచివాలయాల పరిధిలో మైదానాల గుర్తింపును సోమవారం నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలంలోని సంబంధిత అధికారులకు మాస్టర్ డేటా షీట్ పంపడం జరిగిందని అందులోని సదరు వివరాలను చెక్ చేసుకొని రేపు సాయంత్రం నాటికి తెలపాలన్నారు. అదే విధంగా క్రీడలను నిర్వహించేందుకు మైదానాల పరిస్థితిని తెలపడంతో పాటు వాటిని పరిశీలించడానికి పిఈటిలు మండల కేంద్రాలకు వస్తారని అందుకు వారికి తగిన సహాయ సహకారాలు అందజేయాలన్నారు.

మండల అభివృద్ధి అధికారి మండలానికి క్రీడల అధికారిగా వ్యవహరించాలని సూచించారు. క్రీడలకు సంబంధించిన కిట్లు త్వరలో గ్రామాలకు పంపడం జరుగుతుందని తెలియజేశారు.జగనన్నకు చెబుదాం కు సంబంధించి మే 9వ తేది నుంచి ప్రారంభం అయిన కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇచ్చిన ప్రతి ఒక్క అర్జీదారుడిని కార్యాలయానికి పిలిపించి సదరు అర్జీ యొక్క ఎండార్స్మెంట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అయిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. మండల స్థాయి ఆడిట్ ను శనివారం నాటికి పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సిపిఓ అప్పలకొండ, హౌసింగ్ ఇంఛార్జి పిడి సిద్ధలింగమూర్తి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, ఎస్ఎస్ఎ, పిఓ వేణుగోపాల్, డిఈఓ రంగారెడ్డి, సెట్కూరు సిఈఓ రమణ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే కి సంబంధించి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

## -జిల్లా కలెక్టర్ డా జి.సృజన





కర్నూలు, అక్టోబర్ 25: రీ సర్వే కి సంబంధించి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు చేపట్టాలని లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా జి.సృజన అన్ని మండలాల తహసిల్దార్లను, సర్వేయర్లను అదేశించారు.

బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి రెవెన్యూ తదితర అంశాలపై తహశీల్దార్లు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ, సర్వే సిబ్బందితో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే పనులను అనుకున్నంత వేగవంతంగా చేయడం లేదని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ఇచ్చిన గడువు కంటే ఎక్కువ సమయం తీసుకుంటున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రౌండ్ ట్రూతింగ్ పనులకు సంబంధించి కర్నూలు రూరల్ లోని కొంతలపాడు , పంచలింగాల గ్రామాలు, వెల్దుర్తి మండలం లోని నార్లాపురం, ఆదోని మండలంలోని సంబగల్లు గ్రామాలు నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయడం లేదని పేర్కొన్నారు. ఎల్పిఎం జనరేట్ చేయడంలో వెల్దుర్తి మండలంలోని రామలకోట, హొలగుంద మండలంలోని నగరకన్వి, కల్లూరు మండలంలోని కొంగనపాడు, కౌతాళం మండలంలోని కాటేదొడి, కోసిగి మండలంలోని జంపాపురం, జుమలదిన్నె గ్రామాలు ఎల్పిఎం జనరేట్ చేయడంలో నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయకుండా ఆలసత్వం చేస్తున్నారని, రేపటి లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విలేజ్ సర్వేయర్, విఆర్ఓ లాగిన్ లలో డేటా ఎంట్రీ చేసే పనులలో ఎమ్మిగనూరు మండలంలోని కడివెళ్ల, కందనాతి, ఆస్పరి మండలంలోని కారుమంచి, గూడూరు మండలంలోని నాగలాపురం, మల్లాపురం, మునగాల హొలగుంద మండలంలోని గజ్జెహళ్లి గ్రామాల్లో నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ తీసుకుంటున్నారని త్వరితగతిన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ లాగిన్ లో కూడా నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని, నిర్దేశించిన గడువు లోపు లక్ష్యాలను సాధించకుంటే సంబంధిత వారి మీద చర్యలుతప్పవన్నారు. నవంబర్ 30వ తేది నాటికి ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫేస్ 3 కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ ఇంకా మొదలుపెట్టాని 23 గ్రామాల్లో త్వరితగతిన మొదలు పెట్టే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూల్, పత్తికొండ ఆర్డిఓ లకు సూచించారు.జగన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో భాగంగా రెవెన్యూకి సంబంధించి 157 రీ ఓపెన్ లో ఉన్నాయని రీ ఓపెన్ కి సంబంధించి ముఖ్యంగా కర్నూల్ రూరల్ లో 18, ఆదోని 5 , ఆస్పరి 11, ఓర్వకలు 12, గొనేగండ్ల 9, హొలగుంద 8, మద్దికేర 8, దేవనకొండ 8 రీ ఓపెన్ కేసులు ఉన్నాయన్నారు. మరి ముఖ్యంగా రీ ఓపెన్ అయిన వాటికి సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకొని, అర్జీదారులను పిలిపించి వారు సంతృప్తి చెందే విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వడంతో పాటు ఇచ్చిన ఎండార్స్మెంట్ కు తగిన అక్నాలెడ్జ్మెంట్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన కార్యక్రమం చాలా ముఖ్యమని స్పందనకు ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్ని పరిష్కరించాము,

పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి, బియాండ్ ఎస్ఎల్ఎ లో ఎన్ని ఉన్నాయి, ఎన్ని రిఓపెన్ అయ్యాయి అనే సమాచారాన్ని ప్రతి తహసిల్దార్ సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.కర్నూలు జిల్లాలో భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని అసైన్ చేయుటకు గాను జిల్లా అసైన్మెంట్

రివ్యూ కమిటీ 3425 మంది లబ్ధిదారులకు 4116 ఎకరాలు పంపిణీ చేయుటకు ఆమోదించడం జరిగిందని, జిల్లా అసైన్మెంట్ రివ్యూ కమిటీ ద్వారా గుర్తించిన 3425 మంది లబ్ధిదారులకు సంబంధించి ప్రతి ఒక్క లబ్ధిదారుడిని 6 స్టెప్ వాలిడేషన్ కింద వెరిఫై చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఎడి సర్వేయర్ మనీకన్నన్, కె ఆర్ సి సి డెప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



పత్తి కొండ : క్రిష్ణగిరి మండలం ఎరుకలచెరువు గ్రామంలోలి వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పరిశీలించారు. వైద్య సిబ్బంది గ్రామాలకే వచ్చి అవసరమైన పరీక్షలు చేసి మందులు ఇస్తారని తెలియజేశారు. ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం

అవసరమైతే ఆరోగ్యశ్రీ కింద పెద్ద ఆసుపత్రులకు కూడా రెఫర్ చేసి మంచి వైద్యం ఉండేలా చూస్తారని తెలియజేశారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా సేవలు అందించాలని వైద్యులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి డాక్టర్ వెంకటరామి రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కెఈ సుభాషిని మరియు మండల అధికారులు, ఎరుకలచెరువు గ్రామం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# దసరా నవరాత్రులు ముగింపు



డోన్ అమ్మవారు దసరా నవరాత్రులు ముగింపు సందర్భంగా పట్టణంలోని కొత్తపేట అమ్మవారు ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. విగ్రహం ముందర జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ప్రధాన రోడ్డు మీదుగా అబ్బిరెడ్డిపల్లి చెరువులో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని అమ్మవారిని కోరుకున్నామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి కమిటీ సభ్యులు వెంకటేష్, రాణమ్మ, రమేష్, మైసూర్, భాస్కర్, చిన్న రామాంజనేయులు, మున్సిపాలిటీ రవి, తదితర భక్తులు పాల్గొన్నారు.

# గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో ? గెలుపొందిన విజేతలకు బహుమతులు



డోన్ పట్టణంలో ఆర్టీఓ ఆఫీస్ దగ్గర గ్రౌండ్ లో దసరా పండుగ సందర్భంగా డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున,డోన్ పట్టణ టిడిపి కమిటీనాయకులుపాలరాజు.గెలుపొందిన టీంలు: మధుక్రిష్ణ టీం (మొదటి బహుమతి 20,000/-),హ్యుమయున్ టీం (రెండవ బహుమతి 10,000/-) .లకు బహుమతులుఅందజేశారు.ఈకార్యక్రమంలో టైలర్ ఖాజా, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు జిలేబి ధను, ఆర్గనైజర్ హ్యుమయున్, ఆర్గనైజర్ మాధవనాయుడు, క్రికెట్ టీమ్ ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 200 మందికిపైగా అమ్మాయిల నగ్న చిత్రాల సేకరణ


## ..- కటకటాలపాలైన పోలీసు అధికారి

లండన్: శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలను కాపాడాల్సిన రక్షక భటుడే ప్రజల పాలిట రాక్షసుడయ్యాడు. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 200 మందికి పైగా మైనర్ అమ్మాయిలను చెరబట్టి లైంగిక వేధింపులకు గురిచేస్తూ కామాంధుడి అవతారం ఎత్తాడు.అమ్మాయిల అసభ్యకర చిత్రాలను సేకరించి బ్లాక్‌మెయిలింగ్‌కి పాల్పడేవాడు. ఇంటెలిజెన్స్‌కి అందిన సమాచారం మేరకు అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలు, డార్క్ వెబ్(%ఋుతీని ఔవఎ%)నుంచి అసభ్యకర చిత్రాల డౌన్‌లోడ్స్ వ్యవహారంలో పోలీసులు రంగంలోకి దిగితే సదరు అధికారి వ్యవహారం గుట్టు రట్టయింది. లోతైన విచారణ అనంతరం 24 ఏళ్ల లుయిస్ ఎడ్వర్డ్ అనే బ్రిటిష్ మాజీ పోలీసు అధికారిని దోషిగా తేల్చి 12 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. విచారణలో అతడు 160 మంది చిన్నారులపై లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కి పాల్పడినట్టు నేరం అంగీకరించాడు. పోలీసుల విచారణలో మరెన్నో విస్తుగొల్పే విషయాలు వెలుగులోకి వచ్చాయి.యూకేలోని బ్రిడ్జెండ్‌కు చెందిన 24 ఏళ్ల లూయిస్ ఎడ్వర్డ్ 2021లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. సామాజిక మాధ్యమం స్నాప్‌చాట్‌లో టీనేజ్ కుర్రాడిలా ప్రొఫైల్ ఫొటోతో మైనర్ అమ్మాయిలకు గాలం వేసేవాడు. వారికి అనుమానం రాకుండా వారి నగ్న చిత్రాలను సేకరించేవాడు. టీనేజీ అబ్బాయిలా కనిపించేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవాడు. మాట్లాడుతున్నట్టు నటిస్తూ ప్రత్యేక యాప్‌ల సాయంతో వారి చిత్రాలను సేకరించేవాడు. అలా వాటిని చూపించి వారిని బ్లాక్‌మెయిల్ చేసేవాడు. డిసెంబర్ 2022లో డార్క్‌వెబ్ నుంచి అసభ్యకర చిత్రాల డౌన్‌లోడ్స్ వ్యవహారమై ఐపీ అడ్రస్ ఆధారంగా బ్రిడ్జెంట్ ప్రాంతానికి చెందిన పోలీసు అధికారి లూయిస్ ఎడ్వర్డ్‌ను తమదైన శైలిలో విచారిస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

# సంపాదకీయం

## రెండు పార్టీల తీరు ఒక్కటే !

కాంగ్రెస్,బిజెపిల్లో ఇప్పుడు అధికారం కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం అయ్యాయి. చాలాకాలం తరవాత ఈ రెండు పార్టీ రాజకీయం సామీప్యానికి, సారూప్యానికి వచ్చింది. కొంచెం అటుఇటుగా రెండుపార్టీల్లో పెత్తనం అంతా ఇద్దరి చేతుల్లోనే ఇమిడి ఉంది. కాంగ్రెస అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే ఉన్నా పెత్తనం అంతా సోనియా, రాహుల్‌దే. వారిని కాదని కాంగ్రెస్ నేతలు అడుగు కూడా ముందుకు వేయరు. పైకి హడావిడి కనిపించినా లోపలంతా ఆ ఇద్దరి ఆదేశాలకు హుజూర్ అనకతప్పదు. బిజెపిలో జెపి నడ్డా అధ్యక్షస్థానంలో ఉన్నా పెత్తనం అంతా మోడీ, అమిత్ షాలదే. కాంగ్రెస్ ముక్త భారత్ అని మోడీ పిలుపునిస్తే...మోడీ ముక్త భారత్ అని కాంగ్రెస్ తదితర పార్టీల నినాదంగా మారింది. ప్రధానంగా బిజెపి ప్రజాస్వామ్యం నుంచి ఏకస్వామ్యం వైపునకు చేరుకుంది. ఎందరో మహామహులకు పుట్టినిల్లుగా..వేదికగా మారిన బిజెపి ఇప్పుడు తిరుగులేని నియంత చేతుల్లోకి మారింది. చివరకు తెలంగాణలో పార్టీని



విజయవంతంగా నడుపుతున్న బండి సంజయ్‌ను అర్థాంతరంగా తొలగించడంతో ఇక్కడ..పార్టీ పట్టు కోల్పోయినా పట్టించుకోవడంలేదు. అంతకుమించిన పరమార్థం ఏదో ఉంటే తప్ప పార్టీని పణంగా పెట్టరన్నది ఒక వాదన. అయితే.. పార్టీని ఒకరి గుప్పిట్లో ఉంచడం ఇష్టం లేక చేసిన పనిగా ఇప్పటికీ చర్చించుకుంటున్నారు. అయినా మోడీ నాయకత్వం లోని బిజెపిలో ఒక్కరు కూడా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించలేదు. సరికదా ఎందుకని ప్రశ్నించలేదు. పార్టీ అథఃపాతాళానికి పడిపోయినా పట్టించుకోలేదు. ఎంతగా అంటే ఇప్పుడు తెలంగాణ ఎన్నికల్లో పార్టీని ముందుండి నడిపే సమర్థ నాయకత్వం తెలంగాణలో లేకుండా పోయింది. ఇది కూడా ఓ రాజకీయ ఎత్తుగడ కావచ్చు..రేపటి ఎన్నికల్లో బిజెపి ఒకటి రెండు సీట్లు సాధిస్తే తప్పకుండా అవి గులాబీవనంలో పూస్తాయని చెప్పడానికి ఇంతకన్నా తెలివి అవసరం లేదు. ఇదంతా కాంగ్రెస్ దూకుడుకు అడ్డుకట్టవేసే ప్రయత్నంగా కూడా అనుకోవచ్చు. కాంగ్రెస్‌ను నిలువరించాలంటే బిఆర్‌ఎస్‌ను ఎగదోయాలి. అందుకు బిజెపి కొంత తగ్గాలి. ఇదో రకమైన స్ట్రాటజీగా రాజకీయ పండితులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. నిజానికి మోడీని నిలవరించే పాతతరం నేతలు బిజెపిలో లేరు. ఉన్నవారిలో కొందరు దివంగతులయ్యారు. ఆద్వాణీ, మురళీ మనోహర్ జోషి వంటి ఒకరిద్దరు నేతలు మాత్రమే మిగిలిపోయారు. వృద్ధాప్యం కారణంగా వారి నెవరూ పట్టించుకోవడం లేదు. ఆద్వాణీ ప్రోత్సహించినప్పుడు ముందువరసలో ఉన్న మోడీ కూడా ఆయన పెద్దరికానికి ఏనాడు గౌరవం ఇవ్వలేదు. ఈ క్రమంలో మిగిలివున్న పాతతరం వాసన ఉన్న వారిని నరేంద్ర మోదీ క్రమంగా ప్రక్కన పెడుతున్నారు. ఇక మిగిలిందల్లా రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీలు మాత్రమే. వచ్చే ఎన్నికల నాటికి వారు కూడా అతర్థానం అయినా ఆశ్యర్య పడాల్సింది లేదు. ఇదంతా కేవలం మోడీ తనకు ఎదురు లేకుండా చేసుకునే రాజకీయ సోపానపటంగా చూడాలి. ఇకపోతే నితిన్ గడ్కరి, శివరాజ్ సింగ్ చౌహాన్‌లను బిజెపి పార్లమెంటరీ బోర్డు నుంచి పక్కన పెట్టారు. రెండు దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న శివరాజ్ సింగ్ చౌహన్‌ను, రాజస్థాన్‌లో బలమైన నేతగా ఉన్న వసుంధరారాజే, ఛత్తీస్‌గఢ్‌లో రమణ్ సింగ్ ను పక్కన పెట్టారు. కర్ణాటకలో యడ్యూరప్పను బలవంతంగా తప్పించారు. ఉమాభారతి, సంజయ్ జోషి తదితరులు ఎక్కడున్నారో ఎవరికీ తెలియదు. మంత్రులుగా ఉన్న రవిశంకర్ ప్రసాద్, ప్రకాశ్ జవదేకర్ తర్వాత ఉద్వాసనకు గురయ్యారు.

కాంగ్రెస్‌లోనూ రాహుల్‌కు పెద్దరికం తగ్గకుండా సోనియా చూసుకుంటు న్నారు. ఖర్గేను అధ్యక్షుడిగా ఎన్నకున్నా కేవలం పైకి కనిపించే నేత మాత్రమే. ఆయన కూడా సోనియా, రాహుల్ చెప్పే ఆదేశాలను పాటిస్తుంటారు. స్వతంత్రంగా ఎలాంటి నిర్ణయం తీసుకునే సత్తాలేని వృద్ధనేత. పివి నరసింహారావు లాంటి నేత ఎదిగినా ఐదేళ్లు కూడా భరించలేకపోయారు. ఆయనను తరవాత అవమానించి అడ్రస్ లేకుండా చేశారు. ఇలా కాంగ్రెస్, బిజెపిల్లో సారూప్యతలు కనిపిస్తున్నాయి. ఇక రాష్ట్ర పరిస్థితికి వస్తే ..తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పోటీలో నిలదొక్కుకునే పరిస్థితి లేదని రూఢి అయ్యింది. బండి సంజయ్ చేసిన పోరాటం బూడిదలో పోసిన పన్నీరు అయ్యింది. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి కుటిల రాజకీయాలకు బండిని బలిచేశారు. పోటీ చేయడానికి కూడా ఎవరు ముందుకు రాని దుస్థితిలోకి జారింది. ఇదే కోరుకుంటే ప్రజలు చేయగలిగిందేమీ లేదు. ఇకపోతే అసలు ఇప్పుడున్న కేంద్రమంత్రులకు కానీ, రాష్ట్ర స్థాయిలో బలమైన నేతలకు గానీ గుర్తింపు ఉందా అంటే లేదనే చెప్పాలి.

కాంగ్రెస్ పార్టీలో అయితే ఉన్నత స్థానం వారసుడికోసం శాశ్వతంగా రిజర్వు అయి ఉంటుంది. దానిని ఆ పార్టీ వదులుకోదు. ఖర్గేలాంటి వారు వచ్చినా అది కళ్లకు గంతలు కట్టే యత్నమే తప్ప మరోటి కాదు. బిజెపి అలాంటిది కాదు. సాధారణ కార్యకర్తకు కూడా ఉన్నత స్థాయికి ఎదిగి,అంకిత భావం, సామర్థ్యం, సేవాచరిత్ర ద్వారా నాయకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం మా పార్టీ కల్పిస్తుంది. అందుకే ఆనాటి నేతలు వాజ్‌పేయ్, అద్వానీ తదితరులంతా ఎన్ని విమర్శలు వచ్చినా గర్వంగా ఉందని చెప్పేవారు. పార్టీలో ఎందరినో వెన్నుతట్టి ప్రోత్సహించేవారు. అలా ప్రోత్సహిస్తే వచ్చిన వారిలో మోడీ ఉన్నారని గుర్తించాలి. యువనేతల విషయంలో ఎలాంటి కొరతా రాకుండా చూసుకునేవారు. పార్టీకోసం పనిచేసేవారిని గుర్తించి ముందుకు తీసుకుని వచ్చేవారు.

# బిజెపిలో పరిణామాలతో నేతల్లో ఆందోళన

**పార్టీ అభ్యర్థుల జాబితాలో కానరాని సీనియర్లు - బిఆర్ఎస్,కాంగ్రెస్ దూసుకుపోతున్నా పట్టించుకోని వైనం**

హైదరాబాద్,అక్టోబర్25 తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్రంలో పరిణామాలు మారిపోతున్నాయి. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. గెలుపు తమదంటే తమదన్న రీతిలో సవాళ్లు విసురుతున్నాయి. బిఆర్ఎస్ కూడా కాంగ్రెస్ తమ ప్రత్యర్థి అని చెబుతోంది. మొత్తంగా ఇప్పుడు బిజెపి సైడ్ అయ్యింది ఎప్పుడేం జరుగుతోందో అంతుచిక్కని పరిస్థితి ఆ పార్టీలో నెలకొంది. ఈసారి బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలో హోరాహోరీగా తలపడుతుండటంతో.. టమి భయంతోనే సీనియర్లు పోటీకి దూరంగా ఉంటున్నారని కాషాయ పార్టీలో గుసగుసలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా.. స్వయంగా పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పోటీ నుంచి తప్పుకోవడంపై ఊహాగానాలు పెరిగిపోయాయి. అంతేకాదు.. సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ కూడా పోటీకి దూరంగా ఉండటం ఈ వరుస పరిణామాలతో కమలం పార్టీలో ఏం జరుగుతోందో కార్యకర్తలు, పార్టీ నేతలకు అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. బీజేపీ ప్రకటించిన తొలి జాబితాలో ఎక్కడా సీనియర్లు, కీలక నేతలు.. ఆఖరికి రాష్ట్ర అధ్యక్షుడి పేరు కూడా లేకపోవడం గమనార్హం. పోనీ.. రెండో జాబితాలో అయినా పేరు ఉంటుందా అంటే అది కూడా ప్రశ్నార్థకమేనని తెలుస్తోంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్లు దూరంగా ఉండటంతో.. ఈ వ్యవహారం కమలం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కిషన్ రెడ్డి, లక్ష్మణ్‌లే పోటీకి దూరంగా ఉండటంతో తాను కూడా అదేబాటలో వెళ్తున్నట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో అన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. ఏ క్షణమైనా ఆయన కాషాయ కండువా తీసేసి కాంగ్రెస్ కండువా కప్పుకొనే అవకాశాలు మెండుగానే కనిపిస్తున్నాయన్న ప్రచారం ఉంది. ఇక సీనియర్ నేత, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పరిస్థితి కూడా ఇలానే ఉంది. తొలిజాబితాలో అరుణ పేరూ లేదు.. పోటీకి ఆసక్తి చూపట్లేదు. కారణాలేంటి అనేది తెలియట్లేదు కానీ.. బీసీలను ప్రోత్సహించేందుకు బలమైన బీసీ నేతను బరిలోకి దింపుతానని చెబుతున్నారు. ఇక మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి విషయానికొస్తే.. తనకు బదులుగా కుమారుడికి మహబూబ్‌నగర్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక విజయశాంతి పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. అయితే.. కామారెడ్డి నుంచి పోటీచేసే అవకాశం ఇస్తే.. సీఎం కేసీఆర్‌పై పోటీచేస్తానని చెబుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సీనియర్లు పోటీ చేయకపోవడంపై గల్లీ నుంచి ఢిల్లీ వరకు పెద్ద చర్చే నడుస్తోంది. సీనియర్లు పోటీ నుంచి తప్పుకుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని కేడర్ ఆందోళన చెందుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో అసలేం




జరుగుతోందో తెలియక.. సీనియర్లు ఎందుకిలా చేస్తున్నారో అర్థం కాక బీజేపీ శ్రేణులు, నేతలు తలలు పట్టుకుంటున్న పరిస్థితి. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి.. బీఫామ్‌లు కూడా ఇచ్చేసి, మేనిఫెస్టో ప్రకటించి హుస్నాబాద్ నుంచి ఎన్నికల ప్రచారానికి సీఎం కేసీఆర్ శంఖారావం పూరించారు. ఇక అంతకుముందు నుంచే జాతీయ స్థాయి నేతలతో కాంగ్రెస్ ప్రజాక్షేత్రంలోకి వెళ్లడం, భారీ బహిరంగ సభలు నిర్వహిస్తోంది. మొదటి జాబితాను రిలీజ్ చేసిన హస్తం.. త్వరలో మిగిలిన అభ్యర్థులతో రెండో జాబితా రిలీజ్‌కు రంగం సిద్ధం చేస్తోంది. ఇక బీజేపీ కూడా తొలి జాబితాను రిలీజ్ చేసింది.. అయితే ఇందులో సీనియర్లు, ఆశావాహుల పేర్లు లేకపోవడం పలు అనుమానాలు, అంతకుమించి ఊహాగానాలకు తెరలేపుతోంది.

## రోజురోజుకూ మారుతున్న రాజకీయ సమీకరణాలు

**- కాంగ్రెస్ గూటికి పాత నేతలు**
**- సొంతగూటికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి!**

హైదరాబాద్,అక్టోబర్25:తెలంగాణలో రోజురోజుకూ రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. మొన్నటి రాష్ట్రంలో బిఆర్ఎస్ తరువాత బిజెపికే ఎక్కువగా క్రేజ్ ఉండటంతో చాలామంది నేతలు ఆ పార్టీలో చేరాయి. అయితే ఆ పార్టీ అధ్యక్షుడి మార్చడం ఆ తరు వాత పరిణామాల కారణంగా బిజెపి ఊపు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ మాత్రం మెల్లిమెల్లి పుంజుకొని ఇప్పుడు బిఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయం అనే స్థాయిలో నిలిచింది. దీంతో అప్పుడు బిజెపిలో చేరిన వారు సైతం మళ్లీ కాంగ్రెస్‌లోకి వెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడినల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ కేడర్, లీడర్లతో బలంగా ఉండటంతో నేతలు అటువైపు పరుగులు పెడుతున్నారు. గులాబీ పార్టీ నుండి నకిరేకల్ మాజీఎమ్మెల్యే వేముల వీరేశం.. కోదాడ నుండి మాజీఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావులతో పాటు ముఖ్యులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే మునుగోడు మాజీశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా స్వంత గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ గా.. మునుగోడు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన రాజగోపాల్ రెడ్డి ఓటమి పాలయ్యారు. అప్పటి నుండి బీజేపీ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ జెండా ఎగురడం.. తెలంగాణలోనూ కాంగ్రెస్ పుంజుకుంది. ఇదిలా ఉంటే బీజేపీ అభ్యర్థుల తొలిజాబితాలో ఆయన పేరు లేకుండానే రావడంతో ఖంగుతిన్నాడు. ఈపరిస్థితులు అన్నింటిని బేరిజు వేసుకున్న రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. దీనికి తోడు మునుగోడు ఆయన కేడర్ అంతా ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ లో చేరాలని ఒత్తిడి చేస్తున్నారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న కోమటిరెడ్డి స్వంత గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ టచ్ లోకి వెళ్లినట్లు చెపుతున్నారు. బుధవారమే కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని అనుకున్నప్పటికి నాలుగైదు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నేరుగా ఢిల్లీలో రాహుల్ సమక్షంలో హస్తం గూటికి చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఇప్పటికే ఆయన అనుచరులకు పార్టీ మార్పుపై సమాచారం ఇచ్చినట్లు చెపుతున్నారు. ఇదిలా ఉంటే కేడర్ అంతా కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు సిద్ధం కావడంతో వారి ఒత్తిడితో వెళుతున్నట్లు కూడా చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ లో చేరి మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి బరిలో దిగనున్నారు. రాజగోపాల్ రెడ్డి చేరితే తెలంగాణలోనే ఊపు వస్తుందనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా వెంటనే చేర్చుకునేందుకు సిద్ధమైనట్లు చెపుతున్నారు. ఇదిలా ఉంటే పార్టీ చేరికపా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు.

# ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడం దుర్మార్గం

**- కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంది**
**-మేడిగడ్డ బ్యారేజీపై కావాలనే బురద జల్లుతున్నారు**
**- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

నల్లగొండ,అక్టోబర్25 ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడమే కాంగ్రెస్ పార్టీ పని అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ అంశంలో కూడా జరుగుతున్నదని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాల సమస్యలపై అబాండాలు సరికాదన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. కేసీఆర్ విజయం కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. నల్లగొండలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ రావాలని, మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు కేసీఆర్?నే నమ్ముతారని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మకం వ్యక్తంచేశారు. ప్రస్తుత పరిస్థితులల్లో తనపై కూడా కొన్ని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని సూచించారు. తాను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ విజయం కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు తనతో విడిపోవచ్చని, అయినా వారి విజయాన్నే కోరుకుంటున్నాని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తనకు అభిమానులు, మిత్రులు ఉన్నారని.. బీఆర్ఎస్?ని, కేసీఆర్?నే గెలిపించాలని వారందరికి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. ఈ వయస్సులో తాను పార్టీలు మారాల్సిన అవసరం లేదని వెల్లడించారు. పార్టీ ఆదేశిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తాను కానీ, తన కుమారుడు కానీ పోటీ చేస్తామన్నారు. అంతే కానీ



పార్టీ మారేదిలేదని తెలిపారు. అవసరమైతే ఈ పార్టీ నుంచే ఇప్పుడే పోటీచేసే వాడినని చెప్పారు. పక్క పార్టీలోకి వెళ్లి పోటీచేయాల్సిన అవసరం లేదని వెల్లడించారు. కేసీఆర్ మాత్రమే తెలంగాణకు శ్రీరామరక్ష. తెలంగాణ బాగుండాలంటే కేసీఆర్ ఘన విజయం సాధించాలన్నారు.

# ఐటికారిడార్‌లో జంకుతున్న ప్రతిపక్షాలు

## అభ్యర్థులను ప్రకటించేందుకు సతమతం..!

హైదరాబాద్,అక్టోబర్25): అధికార పార్టీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకువెళు తుంటే? ప్రతిపక్ష పార్టీల నుంచి టికెట్ ఆశిస్తున్న ఆశావహుల్లో అయోమయం నెలకొంది. తాజాగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే? ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న వారిని కాదని? కొత్త వారికి టికెట్లు ఖరారు చేస్తుం డడంతో ఆశావహులు కంగుతిం టున్నారు. ఐటీ కారిడార్‌లో అత్యంత కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గాలుగా పేరున్న శేరిలింగంపల్లి, రాజేంద్రనగ ర్‌లలో ఇప్పటికీ పోటీ చేసే అభ్యర్థులు ఎవరో ఆయా పార్టీలు ప్రకటించలేదు. కాంగ్రెస్, బీజేపీలు ఇప్పటికే మొదటి లిస్టును ప్రకటించినా? అందులో ఈ రెండు నియోజకవర్గాల నుంచి అభ్యర్థుల ను ప్రకటించకపోవడం ఆశావహులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి పార్టీలో ఉంటూ ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న ఆశతో ఎదురు చూస్తున్న వారు నిరాశతో ఉన్నారు. దీనికి కారణం? ఇటీవల కాలంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ఏకంగా టికెట్లు కేటాయిస్తుం డడమే. మల్కాజిగిరి ఎమెల్యేకు కాంగ్రెస్ పార్టీలో ఒకేసారి రెండు టికెట్లను కేటాయించడాన్ని స్థానిక నాయకులు ఊహించుకొని ఆందోళనకు గురవుతున్న పరిస్థితి ఈ రెండు నియోజకవర్గాల్లో నెలకొంది. మరోవైపు ఒక్కో నియోజ కవర్గంలో 3 నుంచి 5 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిని కాదని కొత్తగా నాయకులు పార్టీలోకి వచ్చే అవకాశాలు ఉండడంతో టికెట్ దక్కుతుందో లేదోన న్న భయం వారిని వెంటాడు తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఐటీ కారిడార్‌లో అత్యంత కీలకమైనవే కాకుండా అత్యధిక ఓటర్లు ఉన్న నియోజక వర్గాలుగా గుర్తింపు పొందాయి. మెజారిటీ ఓటర్లు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి సెటిల్ అయిన వారు ఉండగా, ఇందులో ఐటీ ఉద్యోగులు, ఉత్తర భారత దేశానికి చెందిన వారు చాలా మందే ఉన్నారు. ఇలాంటి చోట ఓటర్ల ఆలోచన ఎలా ఉంటుందో తెలియక ప్రతిపక్ష పార్టీల నుంచి టికెట్ ఆశిస్తున్న వారు సతమతమవుతున్నారు. అదేసమయంలో శేరిలింగంపల్లి నుంచి అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థిగా, సిట్టింగ్ ఎమ్మెల్యే అరికెపూడిగాంధీ, రాజేంద్రనగర్ నుంచి ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌లు ఐటీ కారిడార్‌లో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెబుతూ ప్రజల్లో తిరుగుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే ప్రత్యర్థి పార్టీలకు అందనంత వేగంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరవుతూ ఉంటే? కాంగ్రెస్, బీజేపీల నుంచి అభ్యర్థులెవరో తెలియని ఆయా పార్టీల క్యాడర్‌లో నెలకొంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ కేంద్రంగా జరిగిన అభివృద్ధిని చూస్తే అత్యధికంగా ఐటీ కారిడార్ పరిధిలోనే జరిగింది. ఈవిషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారు. కొత్తగా వందలాది ఐటీ కంపెనీలతో పాటు ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, లింకురోడ్లు, తాగునీరు, విద్యుత్? ఇలా ఎన్నో అంశాల్లో అభివృద్ధి ఐటీ కారిడార్ ఎక్కువ జరగడంతో అధికార పార్టీపై ప్రజల్లో ఎంతో సానుకూలత ఉంది. అలాంటి చోట తమ భవిష్యత్ ఎలా ఉంటుందో అన్న ఆలోచన ఒకవైపు ఉంటే? టికెట్ ఎప్పుడు ఎవరికి ఇస్తారో అన్న దానిపైనే ఎక్కువగా ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల గడువు సమీపిస్తున్నా టికెట్లు ఖరారు కాకపోవడం ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు ప్రతికూలంగా మారతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టికెట్ ఖరారైన తర్వాత ప్రజల వద్దకు వెళ్లేందుకు సరిపడా సమయం లేకపోతే గెలుపు అంత సులువు కాదనే అభిప్రాయం ఆయా పార్టీల నాయకుల నుంచే వ్యక్తమవుతోంది.

# ఓటు ఎక్కడ వేయాలో తెలుసుకునేందుకు హెల్ప్‌లైన్

**ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేసిన ఎన్నికల అధికారులు**

కరీంనగర్, అక్టోబర్25 త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఓటు వేయాల్సిన పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసుకునేందుకు ఓటరు సహాయ మిత్రను వినియోగించుకోవచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉన్న ఈ యాప్‌తోపాటు ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా కూడా తెలుసుకునే అవకాశమున్నది. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందే ఓటర్లు తాము ఓటు వేయాల్సిన బూత్ ఎక్కడుందో సమగ్రంగా తెల్సుకోవాలి. ఈసారి కుటుంబాల వారీగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో గతంలో మాదిరి కాకుండా, కుటుంబంలో ఓటు హక్కు కలిగి ఉన్న వారందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఓటర్ల పీసీలు మారనున్న దృష్ట్యా, ముందుగానే వివరాలు తెలుసు కోవడం మూలం గా ఇబ్బందులు తప్పను న్నట్లు జిల్లా ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. అలాగే, నవంబర్ 10 వరకు నామినేషన్ల పర్వం ముగియనుండగా, ఆ మరుసటి రోజు నుంచి ఓటర్లకు పోలింగ్ స్లిప్పు లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడిస్తున్నారు. గతం లో ఎదుర్కొన్న అనుభవాల నేపథ్యంలో ఈసారి ఎలాంటి సమస్యలకు ఆస్కారం లేకుండా ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా ప్రోత్సహించే క్రమంలో, ఇరవై రోజుల ముందుగానే పోలింగ్ స్లిప్పులు పం పిణీ చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించినట్లు జిల్లా యంత్రాంగం పేర్కొంటున్నది. వాస్తవానికి ఎన్నికల సంఘం ద్వారా మాత్రమే పోలిం గ్ స్లిప్పులు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే, ఓటర్లను ఆకర్షించే క్రమంలో బరిలో నిలిచిన అభ్యర్థులు కూడా ఓటర్లకు పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం అటు అభ్యర్థులు, ఇటు ఎన్నికల సంఘం కూడా పో లింగ్ స్లిప్పులు సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో, తమ ఓటు ఎక్కడుందో తెల్సుకునేందుకు ఓటర్లు నానా అగచాట్లు పడాల్సి వచ్చింది. దీంతో, కొంతమంది ఓట్లు వేయకుండానే వెనుక్కు తిరిగిపోగా, మరికొంత మంది అలాగే, వేచి చూస్తుండడంతో పోలింగ్ సమయం ముగిసిన అనంతరం కూడా అనేకచోట్ల ఓట్లు వేశారు. వీటిని దృష్టిలో పెట్టుకున్న ఎన్నికల సంఘం ఈసారి నిర్థిష్ట సమయంలోనే వందశాతం పోలింగ్ పూర్తి చేసేందుకు ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తోంది.




## ప్రతి పది సెకన్లకు ఒక బైక్..హాట్‌కేకుల్లా ఓలా స్కూటర్ల అమ్మకాలు!

ప్రముఖ ఎలక్ట్రిక్ తయారీ సంస్థ ఓలా ఫెస్టివల్ సేల్‌ను నిర్వహించింది. ఈ సేల్‌లో ఓలా ఈవీ బైక్స్ హాట్‌కేకుల్లా అమ్ముడు పోయాయని ఆ కంపెనీ సీఈవో భవిష్ అగర్వాల్ తెలిపారు.

ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ విక్రయాలపై భవిష్ అగర్వాల్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా 2022 ఫెస్టివల్ సీజన్‌తో పోల్చితే.. ఈ ఏడాది దసరా, నవరాత్రులలో ప్రతి పది సెకన్లకు ఒక ఓలా బైక్‌ను అమ్మినట్లు పేర్కొన్నారు. దీంతో 2022 కంటే ఈ ఏడాది 2.5 రెట్లు అమ్ముడు పోయినట్లు సంతోషం వ్యక్తం చేశారు.అందుబాటులో ఐదు మోడళ్లు ఓలా దేశీయ మార్కెట్‌లో 5 మోడల్స్‌ను




# అదానీ గ్రూప్ ఆడిట్ సంస్థకు షాక్..

### అకౌంటింగ్ రెగ్యులేటర్ విచారణ..






గౌతమ్ అదానీ కంపెనీలు ఈ ఏడాది అనేక ఆరోపణలు, దర్యాప్తులను ఎదుర్కొంటున్నారు. వ్యవహారం రాజకీయంగా మారటంతో కోర్టుల దాకా విషయం వెళ్లింది.అయితే ప్రస్తుతం ఇది మరిన్ని సమస్యలకు దారితీసేలా కనిపిస్తోంది.దేశంలోని అకౌంటింగ్ రెగ్యులేటర్ అయిన నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ( తాజాగా అదానీ వ్యవహారంలో రంగంలోకి దిగింది. అదానీ గ్రూప్ కంపెనీలకు అనేక సంవత్సరాలుగా ఆడిటర్లుగా ఉన్న సభ్య సంస్థల్లో ఒకదానిపై విచారణ ప్రారంభించినట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది.దేశంలోని సభ్య సంస్థల్లో ఒకటైన %ూ=% బాట్లిబోయ్‌పై విచారణ ప్రారంభించినట్లు వెలుగులోకి వచ్చింది. 2014 వరకు బిలియనీర్ గౌతమ్ అదానీ నియంత్రణలో ఉన్న కొన్ని కంపెనీలపై ఆడిట్‌లకు సంబంధించిన ఫైల్స్, కమ్యూనికేషన్‌లను రెగ్యులేటర్ సదరు అకౌంటింగ్ సంస్థ నుంచి సేకరిస్తోంది. విచారణ ఎంతకాలం పడుతుంది లేదా ఎలాంటి పరిణామాలు ఉంటాయో తెలియాల్సి ఉంది.అదానీ గ్రూప్‌లో భారీగా ఆదాయాన్ని కలిగి ఉన్న 5 లిస్టెడ్ కంపెనీలకు బాట్లిబోయ్ సంస్థ చట్టబద్ధమైన ఆడిటర్‌గా వ్యవహరించటంతో ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. జనవరిలో షార్ట్ సెల్లర్ హిండెన్ బర్గ్ ఆరోపణలను ఎదుర్కొన్న పోర్ట్స్-టు-పవర్ వ్యాపారాల్లో ఉన్న అదానీ గ్రూప్ ప్రధానంగా అకౌంటింగ్, డిస్‌క్లోజర్ పై అనేక ప్రశ్నలు లేవనెత్తింది. అయితే కార్పొరేట్ అక్రమాలకు సంబంధించిన హిండెన్‌బర్గ్ ఆరోపణలను అదానీ గ్రూప్ ఖండించింది. ప్రస్తుతం దీనిపై మార్కెట్ రెగ్యులేటర్ సెబీచే కోర్టు-ఆదేశిత విచారణలో కూడా కొనసాగుతోంది.దేశంలో చట్టప్రకారం పెద్ద విదేశీ ఆడిట్ సంస్థలు నేరుగా తమ పనిచేసేందుకు కుదరదు కాబట్టి అనుబంధ సంస్థల ద్వారా కొనసాగుతుంటాయి. ఈ క్రమంలో అదానీ పవర్ లిమిటెడ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, అదానీ విల్మార్ లిమిటెడ్, అదానీ సిమెంట్ వ్యాపారాలు, పోర్ట్స్ %డ% స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ అకౌంటింగ్ పుస్తకాల్లో %ూ=% బాట్లీబోయ్ సంతకాలు చేసింది. దీంతో వ్యవహారం మరింత వేడెక్కుతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతానికి విషయం కొంత రహస్యంగానే విచారణ జరుగుతున్నట్లు నివేదిక చెబుతోంది.

# కొత్త పాస్‌పోర్ట్‌లు వచ్చేస్తున్నాయ్..

దేశంలో అన్ని వ్యవస్థలూ డిజిటల్ వైపు పయనిస్తున్నాయి. ఇదే ఒరవడిలో కొత్త పాస్‌పోర్ట్‌లు వచ్చేస్తున్నాయి. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ 2.0 కింద కొత్త ఈ-పాస్‌పోర్ట్‌లను ఏడాది చివరి నాటికి ప్రవేశపెట్టడం ద్వారా గణనీయమైన డిజిటల్ మార్పునకు నాంది పలికేందుకు భారత్ సిద్ధమైంది.






కొత్త ఈ-పాస్‌పోర్ట్‌లకు సంబంధించిన విశేషాలు ఇక్కడ తెలుసుకుందాం..

**ఇంటిగ్రేటెడ్ చిప్**

కొత్త ఈ-పాస్‌పోర్ట్ ఇంటిగ్రేటెడ్ చిప్‌తో వస్తుంది. సంబంధిత వ్యక్తికి చెందిన బయోమెట్రిక్ డేటా (ఫొటోగ్రాఫ్, వేలిముద్రలు) ఇందులో నిక్షిప్తమై ఉంటాయి. దీని వల్ల భద్రత మెరుగుపడుతుందని, అంతర్జాతీయ సరిహద్దుల్లో పాస్‌పోర్టులను నకిలీ చేయడం కష్టతరం అవుతుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు.

దీనికి సంబంధించి గత జూన్‌లో విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ట్వీట్ చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి అనుగుణంగా 'ఈజ్ ఆఫ్ లివింగ్'ని మెరుగుపరిచే లక్ష్యంతో విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ చొరవ తీసుకున్నట్లు పేర్కొంది.

ఈజ్ ని విపులీకరిస్తే.. అంటే డిజిటల్ వ్యవస్థను ఉపయోగించి పౌరులకు మెరుగైన పాస్‌పోర్ట్ సేవలు అందించడం, %ూ% అంటే కృత్రిమ మేధస్సు ఆధారిత సేవా డెలివరీ, అంటే చిప్‌తో కూడిన ఈ-పాస్‌పోర్ట్‌లను ఉపయోగించి సులభతరమైన విదేశీ ప్రయాణం, అంటే మెరుగుపరచబడిన డేటా భద్రత.ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' లక్ష్యంలో పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం గణనీయమైన పాత్ర పోషిస్తోందని జైశంకర్ అన్నారు. ఇందులో భాగంగానే పోలీస్ యాప్, సేవా మొబైల్ యాప్, డిజీలాకర్ తో పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమాన్ని అనుసంధానించడం వంటి మైలురాళ్లు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

**మొదట ఫిన్లాండ్‌లో..**

అవాంతరాలు లేని అంతర్జాతీయ ప్రయాణ అనుభవాన్ని అందించడానికి డిజిటల్ పాస్‌పోర్ట్‌లను ప్రారంభించిన మొదటి దేశంగా ఫిన్లాండ్ అవతరించింది. ఆ దేశ ప్రయాణికులు భౌతిక పాస్‌పోర్ట్‌లకు బదులుగా ఈ-పాస్‌పోర్ట్‌లను ఉపయోగించి యూకేకి ప్రయాణించవచ్చు. ఫిన్లాండ్ మాదిరిగానే యూకే, యూఎస్, దక్షిణ కొరియా, పోలాండ్ కూడా డిజిటల్ పాస్‌పోర్ట్ ప్రాజెక్ట్‌లపై పని చేస్తున్నాయని ఒక నివేదిక తెలిపింది.



# తండ్రి బేకరీ వ్యాపారం..

### అడుగడుగునా అవమానాలు..

### దోషిలా విచారణ! 800వ వికెట్ అతడే..

వీబ్ఋష్త్ర వీబతీఋశ్రీఉష్త్రుతీఋఅ- 800 ఔఅఏఎవ్ం%: అతడిది అసలు బౌలింగే కాదన్నారు. త్రో చేస్తున్నాడని, బౌలర్ కాదు జావెలిన్ త్రోయర్ అన్నారు.మోసంతో సాధించిన వికెట్లు, రికార్డులు అసలు లెక్కకే రావని, వాటిని పక్కన పడేయాలని విమర్శించారు. అతని కోసమే నిబంధనలు మార్చారని, అలా అయితే అది క్రికెట్ ఎలా అవుతుందని ప్రశ్నించారు.అడుగడుగునా అవమానాలు, మైదానంలోకి దిగితే చాలు స్టాండ్స్ నుంచి ప్రేక్షకుల బూతు పురాణాలు. కొందరు అతడిని తమిళ తీవ్రవాదిగానూ చిత్రించారు. క్రికెట్ చరిత్రలో ఇంతటి అవమానాలను ఎదుర్కొని, దోషిలా విచారణకు గురైన క్రికెటర్ మరెవరూ లేరు. కానీ ఇన్ని ఆటుపోట్ల మధ్య అతని సంకల్పం మాత్రం చెక్కుచెదరలేదు.పట్టుదలతో ప్రతికూల పరిస్థితులకు అతను ఎదురీదాడు. చివరకు అన్ని అడ్డంకులనూ అధిగమించి ఉన్నతస్థానానికి చేరాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కీర్తిని అందుకున్నాడు. అతడే ముత్తయ్య మురళీధరన్. అద్భుతమైన ఆట, ఘనతలతో స్ఫూర్తిదాయకంగా నిలిచిన శ్రీలంక ఆఫ్‌స్పిన్నర్.

**నాపై నాకు నమ్మకం ఉంది**

2010 జులై 18 నుంచి గాలేలో భారత్, శ్రీలంక మధ్య తొలి టెస్టు మ్యాచ్.. ఈ మ్యాచ్‌తోనే తాను అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతానని మురళీధరన్ ప్రకటించాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతని ఖాతాలో 792 వికెట్లు ఉన్నాయి. సహచరులు అందరూ కాస్త ఉద్వేగానికి లోనయ్యారు. ఎన్నో సాధించి అప్పటికే టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా గుర్తింపు పొందిన అతనికి ఒక మైలురాయి పెద్ద ఘనత కాకపోవచ్చు. కానీ 800 అనే సంఖ్య చెప్పుకునేందుకు మాత్రం కాస్త ప్రత్యేకంగా కనిపిస్తుంది.

# నాకు మరీ ఎక్కువ రెస్ట్ ఇచ్చేశారు. సెలక్టర్లపై సెంచరీ 'హీరో' విసుర్లు

'ఆ సమయంలో నా పరిస్థితి ఎలా ఉందో ఇప్పుడు చెప్పలేను. చాలా చాలా మాట్లాడాలని ఉంది కానీ.. ఆ విషయాల గురించి చెప్పడానికి ఇది సరైన సమయం కాదు.ఏం జరుగుతుందో తెలియలేదు.

బహుశా.. నేనిలా ముందుకు సాగాలనే ఆ అల్లా నాకు ధైర్యాన్నిచ్చాడేమో! ఫిట్‌నెస్‌పై దృష్టి పెడుతూ మరింత కఠిన శ్రమకోరుస్తున్నాను. నేను చేయగలిగింది అంతే కదా! జట్టు విజయాల్లో నా పాత్ర ఉండాలని కోరుకుంటాను. నిజానికి నాకు కావాల్సిన దానికంటే ఎక్కువగానే విశ్రాంతినిచ్చారు. అయినా నా చేతుల్లో ఏమీలేదు. అంతా మేనేజ్‌మెంట్ నిర్ణయం ప్రకారమే జరుగుతుంది. ఒకవేళ నేను నా పనిని నిజాయితీగా పూర్తి చేస్తే నాతో పాటు జట్టుకు కూడా మేలు జరుగుతుంది" అని బంగ్లాదేశ్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ మహ్మదుల్లా అన్నాడు.విశ్రాంతి పేరిట తనను చాలా కాలం పాటు బెంచ్‌కే పరిమితం చేశారంటూ సెలక్టర్లకు పరోక్షంగా చురకలు అంటించాడు. కాగా వన్డే వరల్డ్‌కప్-2023లో భాగంగా మంగళవారం సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ చిత్తుగా ఓడిన విషయం తెలిసిందే. ముంబైలోని వాంఖడే స్టేడియంలో బంగ్లాను ప్రొటిస్ జట్టు 149 పరుగుల భారీ తేడాతో మట్టికరిపించింది.యితే, ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఓడిపోయినప్పటికీ మహ్మదుల్లా పోరాటం క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంది. సౌతాఫ్రికా విధించిన 383 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఓపెనర్లు కనీసం రెండంకెల స్కోరు చేయగా.. వన్‌డౌన్ బ్యాటర్ నజ్ముల్ షాంటో సున్నాకే పరిమితమయ్యాడు.


ఇక మిడిలార్డర్‌లో కెప్టెన్ షకీబ్ అల్ హసన్(1) పూర్తిగా నిరాశపరచగా.. వికెట్ కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీం కేవలం 8 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ క్రమంలో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన మహ్మదుల్లా సెంచరీతో మెరిశాడు. మొత్తంగా 111 బంతులు ఎదుర్కొని 111 పరుగులు సాధించాడు. అతడి ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు సహా 4 సిక్సర్లు ఉన్నాయి.అయితే, మిగతా ఆటగాళ్ల నుంచి ఏమాత్రం సహకారం లభించకపోవడంతో మహ్మదుల్లా ఒంటరి పోరాటం వృథాగా పోయింది. సౌతాఫ్రికా చేతిలో బంగ్లాదేశ్‌కు ఘోర పరాజయం ఎదురైంది. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం వెటరన్ బ్యాటర్ మహ్మదుల్లా మాట్లాడుతూ.. జట్టును గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేశానని పేర్కొన్నాడు.ఈ క్రమంలో పనిలో పనిగా సెలక్టర్లతో పాటు తనను విమర్శించిన వాళ్లకు ఆటతోనే బదులిస్తానంటూ 37 ఏళ్ల మహ్మదుల్లా కౌంటర్లు వేశాడు. కాగా ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై పరిమిత ఓవర్ల సిరీస్‌కు మహ్మదుల్లాను ఎంపిక చేయలేదు సెలక్టర్లు. దాదాపు ఆర్నెళ్ల విరామం తర్వాత న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ సందర్భంగా అతడికి తిరిగి జట్టులో చోటు దక్కింది. ఈ నేపథ్యంలో వన్డే వరల్డ్‌కప్-2023 టీమ్‌లో స్థానం సంపాదించిన మహ్మదుల్లా బంగ్లాదేశ్ తరఫున ప్రపంచకప్ చరిత్రలో అత్యధికంగా 3 శతకాలు చేసి.. ఈ ఘనత సాధించిన ఏకైక బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు.




# ఓటమి బాధతో బాబర్ ఏడ్చాడు..

### తప్పు అతనొక్కడిదే కాదు: పాకిస్తాన్ లెజెండ్

వన్డే ప్రపంచకప్-2023లో భాగంగా ఆఫ్గనిస్తాన్ చేతిలో పాకిస్తాన్ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో పా??క్‌ను 8 వికెట్ల తేడాతో ఆఫ్గానిస్తాన్ చిత్తు చేసింది.వన్డేల్లో ఆఫ్గాన్ చేతిలో పాక్‌కు ఇదే తొలి ఓటమి కావడం గమనార్హం.ఈ ఓటమి బాధ్యుడిగా బాబర్ ఆజంను కెప్టెన్సీ నుంచి తప్పించాలని పాక్ మజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.



ఈ క్రమంలో బాబర్‌కు మద్దతుగా పాక్ మాజీ ఆటగాడు మహ్మద్ యూసఫ్ నిలిచాడు. ఈ ఓటమికి బాబర్ ఒక్కడే కాదు జట్టు మొత్తం బాధ్యత వహించాలని యూసఫ్ అభిప్రాయడ్డాడు."ఆఫ్గానిస్తాన్ మ్యాచ్ అనంతరం బాబర్ డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లి ఏడ్చినట్లు నాకు తెలిసింది. ఈ ఓటమికి బాబర్ ఒక్కడే కారణం కాదు. మొత్తం జట్టుతో పాటు మేనేజ్‌మెంట్ తప్పుకూడా ఉంది. ఇటువంటి సమయంలో మేముంతా బాబర్‌కు సపోర్ట్‌గా ఉంటాం.

# టాప్? ప్లేస్?కు అతిదగ్గరలో గిల్-సిరాజ్.. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ రిలీజ్

2023 : అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్.. బుధవారం వన్డే ర్యాంకింగ్స్ విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్?లో టీమ్‌ఇండియా యంగ్? బ్యాటర్ శుభ్?మన్ గిల్..
టాప్?లో ఉన్న బాబర్?కు అతి చేరువలోకి వచ్చాడు.
: ఐసీసీ బుధవారం వన్డే ర్యాంకింగ్స్ విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్?లో టీమ్‌ఇండియా ఓపెనర్ శుభ్?మన్ గిల్ (823 రేటింగ్స్?)?.. టాప్?లో ఉన్న పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ (829 రేటింగ్స్)కు అతి చేరువలోకి వచ్చాడు. వీరిద్దరూ తొలి రెండు స్థానాల్లో ఉండగా.. సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ ఏకంగా ఏడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం అతడు 756 రేటింగ్స్?తో నాలుగో ప్లేస్? దక్కించుకున్నాడు. మరో సౌతాఫ్రికా ప్లేయర్ క్వింటన్ డికాక్.. 769 రేటింగ్స్?తో మూడో స్థానంలో ఉండగా.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (747 రేటింగ్స్) ఐదో స్థానం, కెప్టెన్ రోహిత్ శర్మ (725 రేటింగ్స్) ఎనిమిదో ప్లేస్?లో కొనసాగుతున్నారు.





# మా ఆయన కంటే ఆయనతోనే మంచి కెమెస్ట్రీ

## దీపికా పదుకోనే

మా ఆయన రణవీర్‌తో కన్నా నాకు ఆ హీరోతోనే మంచి కెమెస్ట్రీ ఉందంటూ మరోసారి వార్తల్లోకెక్కింది దీపికా పదుకునే. ఇప్పటికే జవాన్, గెహరియాన్ వంటి సినిమాలలో అంగాంగ ప్రదర్శన, ముద్దు సీన్లతో నిత్యం వార్తల్లో ఉంటూ తీవ్రంగా విమర్శలు ఎదుర్కొంటున్న ఈ పొడుగుకాళ్ల సుందరి తన భర్త సమక్షంలోనే నోరు జారింది. దేశ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉన్న టీవీ షో కాఫీ విత్ కరణ్ సీజన్ 8 త్వరలో టెలికాస్ట్ కానుంది. ఈక్రమంలో ఫస్ట్ ఎపిసోడ్‌కు బాలీవుడ్ స్టార్ కపుల్ రణవీర్ సింగ్, దీపికా పదుకునే గెస్టులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రోమోను మంగళవారం విడుదల చేయగా.. నెట్టింట ట్రెండింగ్‌లో ఉంది. ఇప్పటి వరకు 7 భాగాలుగా వచ్చిన ఈ కాఫీ విత్ కరణ్ కార్యక్రమాల్లో రణవీర్, దీపికా విడివిడిగా ఇతర నటులతో కలిసి పాల్గొన్నారు.. కానీ జంటగా పాల్గొనడం ఇదే ప్రథమం. ఈ ప్రోమోలో ఓ సందర్భంలో కరణ్ జోహర్ మీకు రణవీర్‌తో కాకుండా ఇండస్ట్రీలో ఎవరితో మంచి కెమిస్ట్రీ ఉందని బావిస్తున్నారని దీపికాను అడగగా.. హృతిక్‌తో మంచి బాండింగ్ ఉంటుందని అనుకుంటున్నానని, అతనితో స్క్రీన్‌పై మంచి కెమిస్ట్రీ వర్కౌటవుతుందని చెప్పడంతో రణవీర్ ఖంగు తిన్నాడు. అయితే షారుఖ్‌తో ఐదారు సినిమాలు, రణవీర్‌తో నాలుగు సినిమాలు చేసిన దీపిక వారిద్దరిని కాదని హృతిక్ పేరు చెప్పడంపై కారణం ఏమై ఉంటుందా అని అభిమానులు ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా హృతిక్, దీపికా పదుకునేలు మొదటిసారిగా 'ఫైటర్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు త్వరలో రానున్నారు. దేశ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఈ కాఫీ విత్ కరణ్ ఆరు సీజన్లలోను కేవలం బాలీవుడ్ నటులతో మాత్రమే చేస్తూ సౌత్‌ను దూరం పెడుతూ వచ్చింది. రాజమౌళి బాహుబలి విజయానంతరం పరిస్థితులు మారడంతో అందరి దృష్టి తెలుగు ఇండస్ట్రీపై పడింది. ఈ క్రమంలో గత సీజన్‌లో ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి, సమంతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మరింత పకడ్బందీతో బ్రహ్మాస్త్ర2

'బ్రహ్మాస్త్ర పార్ట్1 శివ' సినిమాలో చేసిన తప్పులు పార్ట్2లో చేయమని మరింత పకడ్బందీ స్క్రిప్ట్‌తో , మంచి డైలాగ్స్‌తో మొదటి భాగానికి పదింతలు ఆసక్తికర సన్నివేశాలతో సినిమా ఉండబోతున్నదని హీరో రణబీర్ కపూర్ అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో బ్రహ్మాస్త్ర సినిమా విషయాలను మీడియాతో పంచుకున్నారు. పార్ట్1 లో శివ, ఇషాల మధ్య ప్రేమ సన్నివేశాలు, సినిమా డైలాగ్స్ విషయంలో విమర్శలు వచ్చాయని, రాబోయే పార్ట్2లో అలాంటి తప్పులు జరుగకుండా చూసుకుం టామని అన్నారు. అయాన్ ముఖర్జీ ప్రస్తుతం హృతిక్, జూ.ఎన్టీఆర్‌లతో చేస్తున్న 'వార్2' సినిమా బిజీలో ఉన్నాడని, ఆ చిత్రం షూటింగ్ 2024లో ముగుస్తుందని.. అది పూర్తవగానే 2025లో బ్రహ్మాస్త్ర 2 షూటింగ్ ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే సినిమాకు ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, స్క్రిప్ట్ రెడీగా ఉందని చెప్పుకొచ్చారు. బాలీవుడ్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఐదు సంవత్సరాల పాటు షూటింగ్ చేసుకున్న చిత్రంగా బ్రహ్మాస్త్రకి పేరుంది. కరోనాకు రెండు సంవత్సరాల ముందు ప్రారంభమైన ఈ చిత్రం 2022 సెప్టెంబర్‌లో విడుదలై మంచి విజయం సాధించింది. ఇందులోని పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రణబీర్ కపూర్, అలియాభట్ హీరోహీరో యిన్లుగా వచ్చిన ఈ చిత్రంలో అమితాబచ్చన్, షారుఖ్‌ఖాన్, నాగార్జున వంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషించారు. ముఖ్యంగా తెలుగు వెర్షన్‌ను అగ్ర దర్శకుడు రాజమౌళి సమర్పకుడిగా ఉంటూనే చిత్ర ప్రచార కార్యక్రమాలను తన భుజస్కందాలపై వేసుకుని మరి ప్రజల్లోకి చేరేలా చూశారు. ఈ సినిమాకు ప్రీతం అందించిన పాటలు కూడా తోడవడంతో ప్రజాదరణ పొందింది. పార్ట్ 2 ఎప్పుడొస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే పార్ట్ 1కే 5 సంవత్సరాలు తీసుకున్న దర్శకుడు పార్ట్ 2కు ఎన్ని సంవత్సరాలు తీసుకుంటాడో అని అభిమానులు


# ఈ ఆనందాన్ని ఎప్పటికీ మరిచిపోను

## కంగనా రనౌత్




చెడుపై మంచి గెలిచిన ప్రతీకగా దసరా ఉత్సవాల్లో రావణ దహనం చేస్తుంటారు. ప్రతి సంవత్సరం ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుం టారు. ప్రధాన మంత్రి చేతులమీదుగా ఈ తంతు జరుగుతుంటుంది. అయితే ఈ ఏడాది బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. 50 ఏళ్ల చరిత్రలో ఓ మహిళ సెలబ్రిటీ ఈ కార్యక్రమానికి వెళ్లి రావణ దహనం చేయడం ఇదే మొదటిసారి. మంగళవారం సాయంత్రం ఈ రావణ దహనం జరగనుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాని మోదీ బిజీగా ఉన్నారు. తాజాగా మహిళా బిల్లును పార్లమెంట్ ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ సారి రావణ్ దహన్ కార్యక్రమానికి రామ్‌లీల కమిటీ కంగనాను ఆహ్వానించింది. ఆమెతో పాటు మరికొందరు సెలబ్రిటీలు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ కంగనా ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసింది. '50 ఏళ్ల నుంచి వేడుక జరుగుతుంది. కానీ, రావణ్ దహన్ వేడుకను ఓ మహిళ చేయడం ఇదే మొదటిసారి. ఆ అవకాశం నాకు లభించడం ఎంతో సంతోషంగా ఉంది' అని చెప్పారు. తాజాగా ఆమె నటించిన తేజస్ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. కంగనా రనౌత్ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి సర్వేశ్ మేవారా దర్శకత్వం వహించారు.

# డంకీతో షారూఖ్ హ్యాట్రిక్ సాధిస్తాడా..?



ఈ ఏడాది మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరో ఎవరంటే టక్కున గుర్తొచ్చే పేరు బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌ఖాన్. పఠాన్, 'జవాన్' సినిమాలతో ఈ సంవత్సరం బ్యాక్ టూ బ్యాక్ హిట్లు అందుకున్నాడు. జనవరిలో వచ్చిన పఠాన్ సినిమా రూ.1000 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించగా.. రీసెంట్‌గా విడుదలైన 'జవాన్' సినిమా వరల్డ్ వైడ్‌గా రూ.1140 కోట్లు కొల్లగొట్టింది. ఇక ఈ చిత్రంలో షారుఖ్ నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ఇదిలా ఉంటే షారుఖ్‌ఖాన్ తాజాగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ 'డంకీ'. మున్నాభాయ్ ఎం.బీ.బీ.ఎస్. లాగేరహో మున్నాభాయ్, త్రీ ఇడియట్స్ (3), పీకే, సంజు వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తీసిన రాజ్‌కుమార్ హిరానీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాప్సీ కథనాయికగా నటిస్తుంది. డిసెంబర్ 22న ఈ సినిమా విడుదల కానుండగా.. మూవీ నుంచి ఇప్పటివరకు ఒక్క అప్‌డేట్ రాకపోవడం విశేషం. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాపై బాలీవుడ్ సీనియర్ నటుడు బోమన్ ఇరానీ స్పందించాడు.దసరా పండుగా సందర్భంగా సినీ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ముంబైలోని తమ కొత్త ఆఫీస్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించింది. ఇక ఈ వేడుకలో బోమన్ ఇరానీ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. వేడుక అనంతరం షారూఖ్ ఖాన్ డంకీ సినిమా గురించి మాట్లాడుతూ షారుఖ్‌కి ??ఇది వరుసగా మూడో బ్లక్ బస్టర్ (హ్యాట్రిక్) అవుతుందని అన్నారు. అలాగే డంకీ కామెడీతో పాటు మిమ్మల్ని ఆలోచింపజేస్తుంది మీరు దీన్ని ఎంజాయ్ చేస్తారు.. అంటూ బోమన్ తెలిపారు. కాగా ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. దీపావళి కానుకగా షారుఖ్ డంకీ సినిమా టీజర్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని టాక్. దీపావళికి విడుదల కానున్న సల్మాన్ ఖాన్ టైగర్ జిందా హై 3 (టైగర్ త్రీ)తో పాటు డంకీ టీజర్‌ను మేకర్స్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ అదే నిజమైతే అటు షారుఖ్ ఫ్యాన్స్‌తో పాటు ఇటు సల్మాన్ ఫ్యాన్స్‌కు పండగ అనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక సమాచారం కొరకు మరింత సమయం వేచి చూడాల్సి ఉంది.